RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:13 MONDAY ,JUNE 8,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :13 సోమవారం, జూన్ 8, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వాస్తవాలను దాచిన అమెరికా

-ఆ దేశ అగ్రశ్రేణి యుద్ధనౌకలో భారీ అగ్ని ప్రమాదం 'యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్.ఫోర్డ్'లో తీవ్ర నష్టం

-సీఎన్ఎన్‌కు లభించిన బహిర్గతం ఈ ఏడాది మార్చిలో ఘటన



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యాధునిక అణుశక్తి విమాన వాహక యుద్ధనౌకగా చెప్పబడే 'యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్.ఫోర్డ్'లో ఈ ఏడాది మార్చిలో సంభవించిన అగ్ని ప్రమాదం అమెరికా నౌకాదళం వెల్లడించిన దాని కంటే చాలా తీవ్రంగా ఉన్నట్టు తాజాగా బయటపడిన వీడియోలు సూచిస్తున్నాయి. అగ్నిమాపక వ్యవస్థ విఫలమవడంతో నావికులు ప్రాణాలను పణంగా పెట్టి మంటలను అదుపులోకి తెచ్చారనీ, -మిగతా3లో

## విశ్వగురువుగా గొప్పలు.. పేదలపై ధరల మోత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: గృహ వినియోగాదారుల గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్రం పెంచిన విషయం తెలిసిందే. దేశీయ ఎల్‌పీజీ ధరల తాజా పెంపుపై పీఎం మోడీ ప్రభుత్వంపై తృణమూల్ కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. విశ్వగురువుగా చెప్పుకునే ప్రభుత్వం తన పౌరులను ధరల భారం నుండి రక్షించలేకపోతోందని ఆదివారం సోషల్ మీడియా ఎక్స్ వేదిగా విమర్శలు -మిగతా3లో

## అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం



-లక్ష్మీపురం గురుకుల విద్యాలయ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి..

-విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం చేసే పెట్టుబడి..

-బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న..

- యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం..

-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం లో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. 2లో



## ఏడాదిలోపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

●నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం

●రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ధర్మపురి నియోజకవర్గం లోని ప్రతి ఎకరానికి సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఏడాదిలోపు నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ 2లో

## అమెరికాలో తెలంగాణ యువకుడి కాల్చివేత



అన్షుల్ పిజ్జా డెలివరీ చేస్తుండగా దుండగుల కాల్పులు

నార్త్ ఫిలడెల్ఫియాలో ఘటన

మృతుడిని మేడ్చల్ జిల్లా వాసిగా గుర్తింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఉపాధి నిమిత్తం అమెరికా వెళ్లిన తెలంగాణకు చెందిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నార్త్ ఫిలడెల్ఫియాలో పిజ్జా డెలివరీ చేస్తుండగా గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ అన్షుల్‌గా గుర్తించారు. 2లో



## విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరుకు సిద్ధమైన బీజేపీ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 12 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా జూన్ నెలంతా వివిధ అంశాలపై చర్చా కార్యక్రమాలకు బీజేపీ సిద్ధమైంది. ఈ మేరకు ఆదివారం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో పలు అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. తొలుత గోదావరి, కృష్ణా నదీ జలాలు, ప్రాజెక్టులు, నీటి పారుదల రంగంపై నేతలు సమావేశమయ్యారు. 2లో

## హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం

♦నాంపల్లిలో రేపు రాత్రి నుంచి చేప ప్రసాదం పంపిణీ

♦తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

♦నగరంలో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు

♦మృగశిర కార్తె రాత్రి రావడంతో ఈసారి రాత్రి 9 గంటలకు ప్రారంభం

♦ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహి ంచే బత్తిని సోదరుల చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. మృగ శిర కార్తెను పురస్కరిం చుకుని ఆస్తమా రోగుల 2

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను..




తెలంగాణ పత్రిక ప్రతినిధి: సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదా మో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు - మిగతా2లో

## తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు పొడిగింపు..

-జూన్ 12కు బదులుగా 15న స్కూళ్ల పునఃప్రారంభం

-రెండో శనివారం, ఆదివారం నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం

-రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తింపు

-ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. పాఠశాలలకు ప్రకటించిన వేసవి సెలవులను పొడిగిసూ 2లో

## హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానని అంటావా....?, కళ్లు నెత్తికి ఎక్కాయా..? అని ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. - మిగతా2లో

# అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతూ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిగా నిలిచే ఈ విద్యా సంస్థ నిర్మాణంలో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్-2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్-4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యా యని వివరించారు. జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో రూ. 7.65 లక్షలతో పెద్ద చెరువు తూము మరమ్మత్తు పనులకు మంత్రి అడ్లూరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో అనేక సాగు నీటి ప్రాజెక్టు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేయకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి అన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ. 1,000 కోట్లు అవసరమని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అంగీకరించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. నియోజకవర్గంలోని పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి లిఫ్ట్, మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపల్లి వరకు కాలువ పనులతో పాటు మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు ఏడాదిలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. “ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ”గొల్లపల్లి మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని 17 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయగా 72 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 26 లక్షల 12 వేల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**“పోచమ్మ బోనాల్లో పాల్గొన్న మంత్రి”**

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైండ్ల పూజారులు మంత్రి గారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలను ఎల్లవేళలా పోచమ్మ తల్లి చల్లగా చూడాలని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ తో పాటు నాయకులు నిశాంత్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ తో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరుకు సిద్ధమైన బీజేపీ..

తొలుత గోదావరి, కృష్ణా నదీ జలాలు, ప్రాజెక్టులు, నీటి పారుదల రంగంపై నేతలు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయా అంశాలపై టీవీ డిబేట్స్, ఇతర వేదికలపై మాట్లాడేలా నేతలకు రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంచందర్ రావు హాజరుకాగా.. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులు పాల్గొన్నారు. ఈ భేటీ అనంతరం రాంచందర్ రావు అధ్యక్షతన బీజేపీ పదాధికారుల సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్, సంస్థాగత ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్ తివారి, పదాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకి అండగా నిలిచేందుకు మరో పోరుబాటకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమైంది. ఈ సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. ఇటీవల ‘రైతు గోస–బీజేపీ భరోసా’ పోరుబాటతో ప్రభుత్వం దిగొచ్చిందని, దీంతో తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. అలాగే విద్యార్థుల సమస్యలపైనా గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. నేతలంతా ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

# హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే బత్తిని సోదరుల చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా రోగులకు అందించే ఈ ప్రసాదం పంపిణీ రేపు (జూన్ 8) రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. మృగశిర కార్తె రాత్రి ప్రవేశిస్తుండటంతో ఈ మార్పు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జూన్ 9వ తేదీ రాత్రి వరకు ఈ పంపిణీ నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి స్వయంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఫ్యాన్లు, కూలర్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, సీపీఆర్ బృందాలను సిద్ధంగా ఉంచారు. భద్రత కోసం పోలీసులు, షీ టీమ్స్, సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు జూన్ 8 ఉదయం 6 గంటల నుంచి జూన్ 9 రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఆర్టీసీ బస్సులు, వ్యాన్లలో వచ్చేవారు గాంధీభవన్ లేదా గృహకల్ప వద్ద, ఆటోల్లో వచ్చేవారు షెజాన్ హోటల్ వద్ద దిగి గ్రౌండ్స్‌కు చేరుకోవాలి. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# వాస్తవాలను దాచిన అమెరికా

అగ్నిమాపక వ్యవస్థ విఫలమవడంతో నావికులు ప్రాణాలను పణంగా పెట్టి మంటలను అదుపులోకి తెచ్చారనీ, నౌకలోని కొన్ని విభాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని సీఎన్ఎన్ ప్రత్యేక కథనం వెల్లడించింది.

**విఫలమైన అగ్నిమాపక వ్యవస్థ**

నౌకలో ఏర్పాటు చేసిన స్వయంచాలక అగ్నిమాపక వ్యవస్థ పని చేయలేదని ఒక నావికుడు, అలాగే ఘటనపై అవగాహన ఉన్న ఓ సీనియర్ అమెరికా అధికారి వెల్లడించారు. సాధారణంగా ఆ వ్యవస్థ మంటలను ప్రారంభ దశలోనే ఆర్పేయాల్సి ఉండగా.. అది పని చేయకపోవడంతతో నావికులే ప్రత్యక్షంగా మంటలను అదుపు చేయాల్సి వచ్చింది. మంటలను పూర్తిగా ఆర్పడం, శుభ్రపర్చడం, మళ్లీ చెలరేగకుండా నిరోధించడం కోసం సిబ్బందికి సుమారు 30 గంటల సమయం పట్టింది. అగ్ని ప్రమాదం కారణంగా దాదాపు 600 మంది నావికులు తమ నివాస వసతులను కోల్పోయారు. కాగా ఇరాన్‌పై యుద్ధం చర్యల నడుమ ఈ ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం. అగ్నిప్రమాదం మాత్రమే కాకుండా.. నౌక పలు సాంకేతిక సమస్యలను కూడా ఎదుర్కొంది. నౌకలోని మరుగుదొడ్లు తరచూ మూసుకుపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. కొన్ని ప్రాంతాల్లో పని చేసే టాయిలెట్ కోసం నౌక మరో చివరికి వెళ్లాల్సి వచ్చేదని నావికులు తెలిపారు.

**అమెరికా నౌకాదళానికి ప్రతీక**

2017లో సేవల్లోకి వచ్చిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్.ఫోర్డ్ అమెరికా నౌకా దళంలోని అత్యాధునిక విమాన వాహక నౌక. సుమారు 13 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ నౌక.. అణుశక్తితో నడుస్తుంది. దీనిలోని ఎలక్ట్రానిక్ క్యాటపల్ట్ వ్యవస్థ చిన్న డ్రోన్ల నుంచి భారీ యుద్ధ విమానాల వరకు ప్రయోగించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. అమెరికా వద్ద ఉన్న మిగతా పది విమాన వాహక నౌకల్లో ఈ సాంకేతికత లేదు.

## మందమర్రి వద్ద బోల్తాపడ్డ టీజీఎస్ఆర్టీసీ బస్సు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తగూడెం నుంచి బెల్లంపల్లికి వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు మందమర్రి సమీపానికి రాగానే, డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో బస్సు అదుపుతప్పి జాతీయ రహదారి నుంచి పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుపైకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవర్‌తో పాటు కేవలం ఒకే ఒక్క ప్రయాణికుడు ఉన్నట్లు సమాచారం. మిగతా ప్రయాణికులందరూ అప్పటికే తమ గమ్యస్థానాల్లో దిగిపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన డ్రైవర్, ప్రయాణికుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా బస్సును అక్కడి నుంచి తొలగించారు. డ్రైవర్ అలసటే ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## అమెరికాలో తెలంగాణ యువకుడి కాల్చివేత

ఉపాధి నిమిత్తం అమెరికా వెళ్లిన తెలంగాణకు చెందిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నార్త్ ఫిలడెల్ఫియాలో పిజ్జా డెలివరీ చేస్తుండగా గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ అన్షుల్‌గా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే, అన్షుల్ అమెరికాలో పిజ్జా డెలివరీ బాయ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలాగే విధుల్లో భాగంగా పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లగా, దుండగులు అతడిపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అన్షుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్షుల్ మరణవార్త విన్న అతడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.

# హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా..

సీఎం రేవంత్‌రెడ్డిపై. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానని అంటావా....?, కళ్లు నెత్తికి ఎక్కాయా..? అని ధ్వజమెత్తారు. ఈరోజు(ఆదివారం) పెద్దపల్లి జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని హరీశ్‌రావు ఆగ్రహించారు. హిట్లర్‌ను తరిమినట్లే.. ప్రజలు రేవంత్‌రెడ్డిని కూడా తరుముతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు, భూమికి గౌరవం లేదని చెప్పుకొచ్చారు. రైతులు ఓటేయకపోతే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు పొడిగింపు..

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. పాఠశాలలకు ప్రకటించిన వేసవి సెలవులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ముందుగా జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు తెరుచుకోవాల్సి ఉండగా, తాజాగా ఆ తేదీని జూన్ 15కు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే.. జూన్ 13 రెండో శనివారం, జూన్ 14 ఆదివారం కావడంతో కేవలం ఒక్క రోజు (జూన్ 12, శుక్రవారం) కోసం పాఠశాలలు తెరిచి, మళ్లీ రెండు రోజులు సెలవులు ఇవ్వడంపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పునఃప్రారంభ తేదీని పునఃపరిశీలించాలని ప్రభుత్వం వద్దకు పలు అభ్యర్థనలు వచ్చాయి. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సెలవులను పొడిగించడమే సరైనదని భావించింది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు జూన్ 15వ తేదీ సోమవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయని విద్యాశాఖ స్పష్టం చేసింది.

# విశ్వగురువుగా గొప్పలు.. పేదలపై ధరల మోత

ధరల పెరుగుదల భారాన్ని సామాన్య కుటుంబాలపై మోపుతున్నారని, అదే సమయంలో ధనికులపై దీని ప్రభావం ఏమాత్రం పడటం లేదని ఆదివారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొంది. “విశ్వగురువుగా చెప్పుకునే ప్రభుత్వం తన పౌరులను ధరల భారం నుండి రక్షించలేకపోతోందని ఎవీజ పేర్కొంది. సంపన్నులకు ఈ ధరల పెంపు స్వల్పమే కావచ్చు, కానీ ఇప్పటికే పెరుగుతున్న గృహ ఖర్చులతో సతమతమవుతున్న కుటుంబాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇదే బీజేపీ విధానం: ప్రపంచ సంక్షోభాలు తలెత్తినప్పుడు పేదలు ఆందోళన చెందుతుంటే, ‘విశ్వగురువు’గా గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ధరల భారం నుండి దేశ ప్రజలను రక్షించలేకపోతోంది,” అని రాసుకొచ్చింది.

# దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ సమావేశం

**-ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్తలు రాయాలి: చైర్మన్ షేక్ దస్తగీర్**

**దమ్మపేట, తెలంగాణ పత్రిక జూన్ 7**

ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా ప్రతి పాత్రికేయుడు బాధ్యతాయుతంగా వార్తలు రాయాలని దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా క్లబ్ నియమ నిబంధనలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. అనంతరం షేక్ దస్తగీర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పాత్రికేయులు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు



అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా పర్యవేక్షించడం కూడా మీడియా బాధ్యతలో భాగమని పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల విశ్వాసాన్ని పొందేలా వార్తలను అందించాలని క్లబ్ సభ్యులకు సూచించారు. సమాజ హితం, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తూ పాత్రికేయ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో క్లబ్ సెక్రటరీ నడ్డి సాయికుమార్, వైస్



చైర్మన్ మేకల ఉపేంద్ర, కోశాధికారి నీలం రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి ఎండి సాలార్, సభ్యులు బొబ్బిలి రాకేష్, చాడే శ్రీనివాసరావు, ఆనంద్, షేక్ ఖాసీం, పండూరి కిరణ్, సిలారపు సతీష్ కుమార్, బొబ్బిలి శివాజీ, పరిటాల రాము, అన్నవరపు నాగేంద్రరావు, తాళ్ల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరికల కోతులు,మన నియంత్రణ లో లేకుంటే ఇబ్బందులు

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**కామారెడ్డి, జూన్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఆధ్యాత్మికత అంటే కేవ లం పుస్తకాల జ్ఞానమే కాదు. అది హృదయాన్నితా కే అనుభవం. ఈ సత్యాన్నిరామకృష్ణపరమహంస సులభమైన ఉపమానాల ద్వారా, సాధారణ ప్రజల కు అర్థమయ్యే రీతిలో చెప్పేవారు. ఆయన మాట ల్లో గంభీరమైన తత్త్వం కూడా పసిపిల్లలకి సైతం అర్థమయ్యేలా ఉండేది. ఒకసారి రామకృష్ణ పర మహంస శిష్యులకు బోధ చేస్తూఇలాచెప్పారు.మని షి ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నప్పుడు, మన సుతరచూచెదిరిపోతుంది. దానికి కారణం వాస నలు, కోరికలు. అవి మనిషిని వెంబడించే కోతుల్లాం టివి' అన్నారు. అదెలాగో వివరిస్తూ ఒక కథ కూడా చెప్పారాయన. ఓ చెట్టు మీదకోతుల గుంపు కూ ర్చుంది. ఒక కోతిని బల వంతంగానో బెదరగొట్టో తరిమేస్తే, మిగతావన్నీ కూడా అక్కడనుంచి దూకి పారిపోతాయి. కానీ మళ్లీ కాసేపటికే తిరిగి వచ్చేస్తాయి. అలాగే మన మనసు కూడా కోతులతో నిండిన చెట్టులాంటిది. ఒక కోతినితరిమితేకాసేపటికే మరో కోతి వ స్తుంది. అదే కోరికల స్వ భావం కూడ కష్టపడి ఒక కోరిక ను వదిలించు కుంటే, వెంటనే మరో కోరిక మొగ్గ తొడుగుతుంది. అందుకే మనిషి జీవితం అంతా విషయవాంఛలతోపోరాటంలోనే గడుస్తుంది' అని చెప్పారు పరమహంస. నిజమేకదామనిషికి జీవి తమంతా ఒకదానివెంట ఒకటిగా వచ్చే కొత్త కొత్త కోరికలనునెరవేర్చుకోవడంతోనే సరిపోతుంది. ఉదాహరణకు- మొదట కాస్త డబ్బు ఉంటేచాలను కుంటాం. ఆ డబ్బుతోఅవ సరాలుతీరాకవిలాసాలకు వెళ్తాం. అవీ వచ్చాక పేరు కావాలి, పేరు వచ్చి న తరవాత అధికారం కావాలి. ఇక వాటికి అంతం అంటూ ఉండదు. ఇవన్నీ వరసగా వచ్చే కోతుల్లాంటివే.అంతమాత్రానకోరికలనువదిలించుకోవడం మన వల్ల కాదని రామకృష్ణ పరమ హంస చెప్పలేదు. వాటినెలా గెలవాలో బోధించారు. కోటానుకోట్ల కోరికలను అదుపు చేయాలనే ప్రయత్నంలోసమయాన్ని వృథా చేయవద్ద న్నారు. 'ముందుగా ఒకే ఒక్క కోరిక - భగవంతుడి గురించి ఏర్పరచుకోవాలి. ఆ ధ్యాసలోకి ఎప్పుడైతే మనసు మళ్లుతుందో అప్పుడు మిగతా కోరికలన్నీ తామరాకుపై నీటి బిందువుల్లా వాటంతటవే జారిపోతాయి' అని చెప్పేవారు. గొప్ప ఆధ్యాత్మిక సత్యం ఇది. మనసు భగవంతుడి పైన నిలిచినప్పుడు ఇహలోక వాంఛలు మనసులోకి ఎలా రాగలుగుతాయి? ఈ మాటలు మన దైనందిన జీవితానికి కూడాఅన్వయించుకోవచ్చు. కుటుం బం, ఉద్యోగం, సంపాదన- ఇవన్నీ అవసరమే. కానీ మనసంతా అవే నిండిపోకూడదు. ఒక నిశ్చల ఆధ్యాత్మిక కేంద్రం మనిషికి అవసరం. అది లేకపోతే కోరికల కోతులు మనల్ని ఎప్పటికీ ప్రశాంత ంగాఉండనివ్వవు. రోజులో కొంత సమయం భగవన్నామ స్మరణ, ప్రార్థన, ధ్యానానికి కేటాయిస్తే, మనసుప్రశాంతమవుతుంది.రామకృష్ణ పరమహంస చెప్పినట్లు, కోరికల నుంచి విముక్తం కావడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం- ఆ పరమాత్మనుఆశ్రయించడం. మనసా వాచా కర్మణా ఆయనపై నిలిచిన మననే నిజమైన శాంతిని, అసలైన ఆనందాన్ని అనుభవిస్తుంది.

# ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా "ఫిట్ ఇండియా మూవ్‌మెంట్" సైక్లింగ్

**-జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో "హరిత భవిష్యత్తు కోసం సైక్లింగ్" అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ సైక్లింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం,



పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సైక్లింగ్‌ను ప్రజల్లో ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సైక్లింగ్ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆరోగ్యవ ంతమైన సమాజంతో పాటు పచ్చని పర్యావరణాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ అధికారులు , వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, , క్రీడా సంఘాల సభ్యులు , యువత తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని నాశనం చేస్తున్న వరికొయ్యేల దహనం అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్న రైతులు

**-భూమి సారవంతత దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని**

**-వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 07 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో కొందరు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, హెచ్చరికలను పట్టించుకోకుండా వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిన వరికొయ్యేలను రాత్రి వేళల్లో తగులబెడుతున్న ఘటనలు కొనసాగుతున్నాయి. ఈ చర్యల వల్ల భూమి సారవంతత దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల ప్రకారం వరికొయ్యేలను కాల్చివేయడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయి. ఫలితంగా భూమి ఉత్పాదకత క్రమంగా తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అయినప్పటికీ కొందరు రైతులు పొలాలను త్వరగా సిద్ధం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. వరికొయ్యేల దహనం వల్ల గాలి కాలుష్యం పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో పొలాల నుంచి ఎగసిపడుతున్న పొగ సమీప గ్రామాలకు వ్యాపించి ప్రజలకు శ్వాస





సంబంధిత ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అలాగే రహదారుల పక్కన ఉన్న పొలాల్లో మంటలు పెట్టడం వల్ల పొగమంచు తరహాలో దట్టమైన పొగ అలుముకుని వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ఈ మంటలు అదుపు తప్పి సమీపంలోని చెట్లు, గడ్డి పొదలు, విద్యుత్ స్తంభాలు, ఇతర వ్యవసాయ భూములకు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు వరికొయ్యేలను కాల్చకుండా వాటిని భూమిలో కలపడం, పశుగ్రాసంగా వినియోగించడం లేదా సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను సూచిస్తున్నారు. భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా రైతులు సహకరించాలని కోరుతున్నారు. వరికొయ్యేల దహనం కొనసాగితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించి భూమి సారాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన



**సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక)జూన్ 7**

సారంగాపూర్ మండలంలోని పోచంపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఒక్కో గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా సమాఖ్య భవనాలు మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శేఖర్, జగదీష్, మహిళలు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 7**

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కోటగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 7.**

కోటగిరి మండల కేంద్రంలోని నలంద హైస్కూల్‌కు చెందిన 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి చేరుకొని ఆత్మీయంగా కలుసుకొని 16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత మళ్ళీ ఒకటైన నలంద పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరూ కలసి సంతోషంలో మునిగిపోయారు. కాలం ఎంత వేగంగా పరిగెత్తినా పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలు చెక్కుచెదరవని నిరూపిస్తూ, ఎంతో కాలంగా దూరంగా ఉన్న మిత్రులందరూ ఒకచోట చేరిన వేళ ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి అల్లర్లను గుర్తు చేసుకున్నారు.టీచర్ల దగ్గర తిట్లు తిన్న సందర్భాలను, తరగతి గదిలో చేసిన చిలిపి పనులను నెమరువేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న ప్రతి ఒక్కరూ తాము ప్రస్తుతం ఏయే రంగాల్లో స్థిరపడ్డామో, జీవిత ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, తాము ఈరోజు ఈ స్థితిలో ఉండటానికి వారి మార్గనిర్దేశనమే కారణమని కృతజ్ఞతా భావాన్ని చాటుకున్నారు. కేవలం కబుర్లు మాత్రమే ఆనాటి స్కూల్ రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. జీవితంలో ఎంత బిజీగా ఉన్నా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మనసుకి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని. 16 ఏళ్ల విరామం తర్వాత కూడా తమ స్నేహబంధం ఏమాత్రం తగ్గలేదని, భవిష్యత్తులో కూడా ఇలాగే క్రమ తప్పకుండా కలుసుకోవాలని తీర్మానించుకుంటూ, ఈ కార్యక్రమం ద్వారా మనుషుల మధ్య ఉండాల్సిన అనుబంధం విలువను మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గురువులు చంద్రకాంత్ గోపికృష్ణ రాజు శ్రీను గంగాధర్ లక్ష్మణ్ సుబ్బారావు పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ నరేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ లో సగటుకన్నా తక్కువగా సంతానోత్పత్తి రేటు. ఎలాన్ మస్క్

-భారత్‌లో జననాల రేటు రీప్లేస్‌మెంట్ కంటే కిందకు పడిపోతోంది
-ఉత్తరాదిలో తగ్గుదల దక్షిణాదిలో స్వల్ప పెరుగుదల
-అతి తక్కువ సంతానోత్పత్తి రేటు కలిగిన రాష్ట్రంగా సిక్కిం



జూన్ 7,( తెలంగాణ పత్రిక

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం భారత్‌లో సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) పడిపోతుండటంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 కంటే అధికంగా ఉండాలి. అయితే, దేశం మొత్తంలో ఈ టీఎఫ్ఆర్ 2.3 నుంచి 1.9కి పడిపోయింది. ప్రస్తుతం దేశ జాతీయ సగటు 2.0గా ఉంది. అయితే సంతానోత్పత్తి రేటు ఉత్తరాదిలో తగ్గిపోగా దక్షిణాదిలో స్వల్పంగా పెరుగడం విశేషం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం భారత్‌లో సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) పడిపోతుండటంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన 'నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-6' నివేదిక ప్రకారం భారత్‌లో ఫెర్టిలిటీ రేటు గణనీయంగా తగ్గింది. భారతదేశ చరిత్రలో ఫెర్టిలిటీ రేటు రీప్లేస్‌మెంట్ కంటే కిందకి పడిపోయినట్లు వెల్లడించింది. సాధారణంగా ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 కంటే అధికంగా ఉండాలి. అయితే, దేశం మొత్తంలో ఈ టీఎఫ్ఆర్ 2.3 నుంచి 1.9కి పడిపోయింది. ప్రస్తుతం దేశ జాతీయసగటు2.0గా ఉంది

**భారత్‌లో జననాల రేటు రీప్లేస్‌మెంట్ కంటే కిందకు పడిపోతోంది**

ఈ గణాంకాలను ఓ మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై తాజాగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. భారత్‌లో జననాల రేటు రీప్లేస్‌మెంట్ కంటే కిందకు పడిపోతోందని పేర్కొన్నారు. దీన్ని మస్క్ రీపోస్టు చేశారు. భారత్‌లో జనన రేటు చాలా ఏళ్ల క్రితమే రీప్లేస్‌మెంట్ కంటే కిందకి పడిపోయిందని పేర్కొన్నారు. అత్యంత విద్యావంతులు ఉన్న ఈ దేశంలో ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట వైరల్ అవుతోంది.


**ఉత్తరాదిలో తగ్గుదల దక్షిణాదిలో స్వల్ప పెరుగుదల**


ఒకప్పుడు అత్యధిక జనాభా వృద్ధిరేటుతో దేశానికి పెద్ద సవాలుగా నిలిచిన ఉత్తరప్రదేశ్, బిహార్, ఈశాన్య రాష్ట్రాలలో సంతానోత్పత్తి రేట్లు గణనీయంగా తగ్గుముఖం పట్టినట్లుగా కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-6 నివేదిక వెల్లడించింది. ఈ రాష్ట్రాలు ఇప్పుడు జాతీయ సగటుకు అత్యంత సమీపంలోకి వచ్చాయి. బాలికల విద్య పెరగడం, బాల్య వివాహాలు తగ్గడంతో పాటు ప్రభుత్వాలు విస్తృతంగా అమలు చేస్తున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఈ మార్పునకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. తాజా నివేదికలోని రాష్ట్రాల వారీ వివరాలను పరిశీలిస్తే.. దేశంలోనే అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్‌లో సంతానోత్పత్తి రేటు గతంలో 2.4గా ఉండగా, అది ఇప్పుడు 2.2కు పడిపోయింది. దేశంలోనే ఎల్లప్పుడూ అత్యధిక సంతానోత్పత్తి రేటు నమోదు చేసే బిహార్‌లో సైతం తగ్గుదల నమోదు కావడం విశేషం. బీహార్ లో గత సర్వేలో 3.0గా ఉన్న సంతానోత్పత్తి రేటు ఇప్పుడు 2.7కు తగ్గింది.

**అతి తక్కువ సంతానోత్పత్తి రేటు కలిగిన రాష్ట్రంగా సిక్కిం**

దేశంలోనే అత్యంత తక్కువ సంతానోత్పత్తి రేటు కలిగిన రాష్ట్రంగా సిక్కిం 1.0తో నిలిచింది. ఇకపోతే దేశంలోనే అత్యంత వేగంగా సంతానోత్పత్తి రేటు తగ్గిన ప్రాంతంగా ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయ రికార్డు సృష్టించింది. ఇక్కడ గతంలో 2.7గా ఉన్న సంతానోత్పత్తి రేటు ఏకంగా 2.2కు పడిపోయింది. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మిజోరాం వంటి ఇతర ఈశాన్య రాష్ట్రాలలో కూడా జననాల రేటు సగటున 0.3 చొప్పున క్షీణించింది. మరోవైపు గతంలో జనాభా నియంత్రణ కఠినంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలలో క్రమంగా సంతానోత్పత్తి రేటు.. ప్రస్తుతం స్వల్ప పెరుగదల కనిపిస్తోంది. తెలంగాణలో గతంలో 1.8గా ఉన్న రేటు, తాజా సర్వేలో అది 1.9కి పెరిగింది. ఏపీ, కర్ణాటకల్లో ఈ రేటు 1.7 నుంచి 1.8కి చేరింది. కేరళలో కూడా 1.8కి పెరిగింది. ఆయా రాష్ట్రాలలో జనాభా నియంత్రణ నిబంధనల సఢలింపు జనాభా పెరుగుదల ఆవశ్యకతపై జనాల్లో అవగాహన వంటి కారణాలు సంతానోత్పత్తి రేటు పెరుగుదలకు దోహదం చేస్తున్నాయని అంచనా వేశారు.

# వేసవి కాలం నుంచి వానాకాలం లోకి- తీసుకోవాల్సిన జాగ్రత్తలు





కామారెడ్డి ,జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎండ తీవ్రతతో కూడిన వేసవి కాలం ముగిసి, వర్షాలు పడే సమయం రావడం వాతావరణాన్ని చల్లబరుస్తుంది కానీ, ఈ మార్పు మన ఆరోగ్యానికి పెద్ద సవాలుగా మారుతుంది. వర్షాకాలంలో గాలిలో తేమ విపరీతంగా పెరగడం వల్ల రకరకాల వైరస్‌లు, బ్యాక్టీరియా మరియు దోమలు వేగంగా వృద్ధి చెందుతాయి. ఈ సీజన్ మార్పులో వచ్చే ప్రధాన ఆరోగ్య సమస్యలు, వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణోపాయాలు:

**1. దోమల ద్వారా వచ్చే వ్యాధులు:**

వర్షపు నీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి.. డెంగ్యూ , మలేరియా చికెన్‌గున్యా వంటి ప్రమాదకర జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. లక్షణాలు: అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, కీళ్ళు మరియు కండరాల నొప్పులు, కళ్ళ వెనుక భాగంలో నొప్పి, విపరీతమైన నీరసం. నివారణోపాయాలు: నీరు నిల్వ ఉండనివ్వద్దు: వారానికి ఒకసారి ఇంటి పరిసరాలను గమనించండి. పాత టైర్లు, పూల కుండీలు, ఖాళీ డబ్బాలు, టెర్రస్ పై నీరు నిల్వ ఉండకుండా వెంటనే పారబోయండి. దోమల నివారణ: బయటకు వెళ్లేటప్పుడు దోమలు కుట్టకుండా ఉండే క్రీములు రాసుకోవడం, రాత్రి పూట దోమతెరలు వాడటం మరియు శరీరాన్ని పూర్తిగా కప్పేసే బట్టలు వేసుకోవడం మంచిది.

**2. కలుషిత నీరు, ఆహార సమస్యలు:**

వర్షాల వల్ల తాగునీటి వనరులు కలుషితమయ్యే అవకాశం చాలా ఎక్కువ. దీనివల్ల టైఫాయిడ్ కలరా, గ్యాస్ట్రోఎంటరైటిస్ (వాంతులు, విరేచనాలు), మరియు హెపటైటిస్ ఎ (కామెర్లు) వంటి వ్యాధులు ప్రబలుతాయి. అలాగే ఈ కాలంలో మన జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. లక్షణాలు: కడుపునొప్పి, వాంతులు, మోషన్స్, వికారం మరియు జ్వరం. నివారణోపాయాలు: కాచి చల్లార్చిన నీరు: కేవలం ఫిల్టర్ నీటిపైనే ఆధారపడకుండా, నీటిని కనీసం ఒక నిమిషం పాటు బాగా మరిగించి ఆ తర్వాతే తాగండి. స్ట్రీట్ ఫుడ్ వద్దు: రోడ్ల పక్కన దొరికే చాట్, కట్ చేసిన పండ్లు, పండ్ల రసాలు మరియు సలాడ్లను పూర్తిగా దూరం పెట్టండి. ఎల్లప్పుడూ వేడివేడిగా ఉండే తాజా వంటకాలనే తినండి.

**3. శ్వాసకోశ సమస్యలు, ఫ్లూ:**

వాతావరణంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రత తగ్గడం వల్ల జలుబు, దగ్గు, ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు గాలి ద్వారా వేగంగా వ్యాపిస్తాయి. అలాగే ఇంట్లో చేరే తేమ వల్ల బూజు పట్టి, ఆస్తమా లేదా అలర్జీ ఉన్నవారికి శ్వాస ఇబ్బందులు ఎక్కువవుతాయి. లక్షణాలు: గొంతు నొప్పి, ముక్కు కారడం, పొడి దగ్గు, ఒంటి నొప్పులు పిల్లికూతలు నివారణోపాయాలు:రోగనిరోధక శక్తిని పెంచుకోండి: రోజువారీ ఆహారంలో అల్లం, వెల్లుల్లి, పసుపు, మిరియాలు మరియు తులసి ఆకులను చేర్చుకోండి. ఇవి సహజసిద్ధమైన యాంటీ-వైరల్ లాగా పనిచేస్తాయి. వేడి నీటి ఆవిరి: జలుబు లేదా గొంతు అసౌకర్యంగా అనిపిస్తే రోజుకు రెండు సార్లు వేడి నీటి ఆవిరి పట్టండి మరియు ఉప్పు నీటితో గొంతును పుక్కిలించండి .

**4. చర్మ వ్యాధులు, ఫంగల్ ఇన్ఫెక్షన్స్:**

వర్షంలో తడవడం, ఎక్కువ సేపు తడి బట్టలు లేదా తడి షూస్ వేసుకుని ఉండటం వల్ల చర్మంపై ఫంగస్ చేరి తామర , అథ్లెట్స్ ఫుట్ (కాలి వేళ్ల మధ్య పుండ్లు) బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు వస్తాయి. లక్షణాలు: చర్మంపై ఎర్రటి పొక్కులు రావడం, విపరీతమైన దురద, వేళ్ల మధ్య చర్మం ఊడిపోవడం. నివారణోపాయాలు: వెంటనే పొడిగా మారండి: వర్షంలో తడిసిన వెంటనే ఇంటికి వచ్చి శుభ్రంగా స్నానం చేసి, శరీరాన్ని పొడిగా తుడుచుకోవాలి. ముఖ్యంగా కాలి వేళ్ల మధ్య తడి లేకుండా చూసుకోవాలి. పల్చటి కాటన్ బట్టలు: గాలి ఆడేలా ఉండే వదులైన కాటన్ బట్టలను ధరించండి. సరిగ్గా ఆరని బట్టలను ఎట్టిపరిస్థితుల్లోనూ వేసుకోవద్దు. వర్షాకాలంలో వచ్చే వాతావరణ మార్పుల వల్ల అందరికంటే ఎక్కువగా ప్రభావితమయ్యేది పిల్లలు మరియు వృద్ధులే. వీరిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లు చాలా వేగంగా దాడి చేస్తాయి.

# అగ్నివీర్ కు ఎంపికైన యువకులను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 7

జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో యజ్ఞ డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వ అగ్ని వీర్ నియామక పరీక్షలలో 12 మంది యజ్ఞ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది ఎంపిక కాగా ఈరోజు ఎంపికైన 12 మంది యువకులను సన్మానించి అభినందనలు తెలియజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఎంపికైన యువకులు మాట్లాడుతూ ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిరుద్యోగ యువత కోసం 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్



ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కృషి తోనే అగ్నివీర్ లో ఉద్యోగాలు పొందడం సాధ్యమైందని ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కటిపల్లి గంగారెడ్డి కౌన్సిలర్లు ఏనుగుల లావణ్య రాజు, దయల చంద్రకళ శంకర్, కూతురు శేఖర్ ,బండ శంకర్, సమిండ్ల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్ ,కుసరి అనిల్ ,అకాడమీ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీఓ రవిబాబు, సీనియర్ నాయకులు బాలముకుందం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా సురేష్ ,ప్రధాన కార్యదర్శి సాగి శ్రీధర్ రావు, గౌరవాధ్యక్షులు మూలాసపు రాజన్న,మాజీ సర్పంచ్ రమణ రావు, పురుషోత్తం రెడ్డి, మేనేని శ్రీధర్ రావు ,లక్ష్మారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులుప్రజలకు వివరించాలి





-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్, టీపీసీసీ అధికార ప్రతినిధి, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. బీఎల్ఏలే పార్టీకి బలమైన పునాది. ఓటర్ జాబితాలో సవరణలు చేయడానికి కానీ ఓటర్ లిస్టులో కొత్తవారిని చేర్చడానికి ఉన్న అధికారం, ముఖ్యమంత్రి కూడా లేదు. బీఎల్ఏ ప్రాధాన్యత బూత్ లెవెల్ ఏజెంట్ అనేది పార్టీకి కళ్లూ, చెవులూ వంటిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని అన్నారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు బలోపేతం కావాలంటే బీఎల్ఏలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయి నిర్మాణమే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ. ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరం. ఎన్నికల విజయానికి బూత్ స్థాయి నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలపై బీఎల్ఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామాలు, కాలనీలు, వార్డుల స్థాయికి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ స్పోక్ పర్సన్, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ. బీఎల్ఏ బాధ్యతలు, విధులపై సమగ్ర శిక్షణ ఇవ్వడం, రాజ్యాంగాన్ని కాపాడటానికి. బీఎల్ఏల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, డిజిటల్ విధానాల వినియోగం తదితర అంశాలపై సమగ్ర శిక్షణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇస్తున్నాం. ప్రతి బీఎల్ఏ తన బూత్ పరిధిలోని ప్రతి కుటుంబంతో సంబంధాలు కొనసాగించాలని, కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయించడంతో పాటు అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించే బాధ్యత బీఎల్ఏలపై ఉంటుందని వివరించారు. ఓటరు జాబితా పరిరక్షణ, ఓటర్లతో నిరంతర సంబంధాలు, పార్టీ కార్యక్రమాల ప్రచారం, ప్రజా సమస్యల గుర్తింపు, ఎన్నికల సమయంలో సమర్థవంతమైన నిర్వహణ వంటి అంశాల్లో బీఎల్ఏలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ , మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు సందీప్, కౌన్సిలర్లు అంజాద్, లడ్డు, అఖిల, ఫెరోజ్ సుల్తానా, కళ్లెం సావిత్రి, యూనుస్, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, సుదర్శన్, మండల అధ్యక్షులు కృష్ణ రావు, నరేందర్ రెడ్డి, రాజగౌడ్, నౌసిలాల్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, జస్టైల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్





-మహిపాల్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుంది
-అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 07 (తెలంగాణ పత్రిక):
శుక్రవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో శివంపేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మహిపాల్ రోడ్డు ప్రమాదంలో లారీని ఢీకొనడంతో దురదృష్టవశాత్తు మృతి చెందారు. జరిగిన ఈ విషాద ఘటన జిల్లా పోలీసు శాఖను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మహిపాల్ 2024లో పోలీసు శాఖలో చేరి, సుమారు సంవత్సరం పాటు క్యూఆర్టీ (QRT) లో విధులు నిర్వహించారు. అనంతరం కొద్ది రోజుల క్రితమే బదిలీపై శివంపేట్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. తన స్వల్ప సేవా కాలంలోనే అంకితభావం, క్రమశిక్షణ, విధి నిర్వహణలో నిబద్ధతతో సహచరుల అభిమానాన్ని సంపాదించారు. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మహిపాల్ స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. మహిపాల్ అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని అధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన కర్తవ్యనిష్ఠను స్మరించుకుంటూ నివాళులర్పించారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ప్రార్థిస్తూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# ప్లాస్టిక్ వాడకం మా గ్రామంలో నిషేధిస్తున్నాం

## గాంధీనగర్ గ్రామ సర్పంచ్ బానోత్, నిర్మల వెంకన్న

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 07:
గ్రామపంచాయతీలో ఈరోజు ఉదయం ఏడు గంటలకు గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ బానోత్,నిర్మల వెంకన్న గ్రామంలో ప్లాస్టిక్ విరుదాలను సేకరించి డంపింగ్ కి యాడ్ తరలించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలోని యువకులు మహిళలు వివిధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు తో కలిసి ఈరోజు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించామని మేము ప్రతిజ్ఞ చేసాం గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తున్నామని గతంలోనే బాల్య వివాహ రహిత గ్రామంగా అధికారులు గుర్తించారని ఆ ఉత్సాహంతో గ్రామంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వల్లపు మహేష్,



వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్యా బిక్షపతి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బానోతు వెంకన్న, కార్యదర్శి రామావత్ బిక్షపతి, ఆరోగ్య కమిటీ అధ్యక్షులు ఐలయ్య, కార్యదర్శి వెంకన్న, వాటర్ కమిటీ అధ్యక్షుడు కిరణ్, విద్యా కమిటీ అధ్యక్షులు బెల్లి సురేష్, పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బానోత్ ఖాసీం గ్రామ



పెద్దలు, బానోత్ బాలు, లావుడియా బాలు, కొంపెల్లి శ్రీను, పల్లె మల్లయ్య, బానోతు జోగ్య, భూక్య రాజేందర్ లాడియా జింతు, తేజావత్ బన్ను, కొంపెల్లి అశోక్, బాలవికాస ప్రతినిధులు, వినయ్ శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది ,

# గూడూరు మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్


-గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 7.
(తెలంగాణ పత్రిక):-
మహబూబాబాద్ జిల్లా, ఆదివారం రోజున గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. వినయ్ కుమార్, గూడూరు మండల పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నేరాలకు పాల్పడకుండా సజ్జన పౌరులుగా జీవించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు, భూ వివాదాలు, దౌర్జన్యాలు,



బెదిరింపులు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా చట్టాలను గౌరవించాలని, గ్రామాలల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, జూదం, దౌర్జన్యాలు, మహిళలపై వేధింపులు అలాగే ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని ఈ సందర్భంగా, గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ కోరారు.

# మృగశిర కార్తీ వర్షాకాల ఆరంభానికి సూచిక






-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జూన్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
భారతీయ సంస్కృతి ప్ర కృతి ఆధారంగా అభివృ ద్ధి చెందినది పూర్వీకులు కాలాలను రుతువులను నక్షత్రాలను గమనిస్తూ వ్యవసాయం మరియు జీవన విధానాన్ని రూపొం దించారు ఈ నేపథ్యంలో మృగశిర కార్తి ఎంతో ప్ర త్యేకమైన స్థానం ఉంది. దీన్ని తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో మిర్గం అని కూ డా అంటారు. ఈ వర్షాకా ల ప్రారంభానికి సూచిక మృగశిర కార్తి అంటేమృగ శిర నక్షత్రం సంభవించే సమయంలో వచ్చే ప్రత్యే క కాలాన్ని మృగశిర కార్తి అని పిలుస్తారు. ఇది సా ధారణంగా జేష్ట మాసం లో వస్తదిఈ సమయం లో.సూర్యుడు. మిధున రాశిలోకిప్రవేశిస్తాడు. ప్రకృతిలో గమనించ గల మా ర్పులు ఈ కాలానికి ప్రత్యే క లక్షణం, వాతావారణం. గణనీయమై_నమార్పులు. కనిపిస్తాయి. గాలిలోతేమ పెరుగుతు ంది. వేడికొంత తగ్గుతుంది. ఆకాశంలోమే ఘాలుఏర్పడుతాయి. వర్షాకాల నికి ముందస్తు సంకేతాలుగా. భావించబడుతాయి అందువల్ల వర్ష కాలఆరంభదశగాపేర్కొంటారు. మృగశిర కార్తె రోజున రైతులు దేవుని ప్రార్థిస్తూ మంచి వర్షాలు కురవాలనికోరుకుంటారు సాంప్రదాయాలు మరి యు విశ్వాసాలు తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తిక జరుపుకుంటారు కొన్ని ప్ర త్యేకనైవేద్యాలు సమర్పిస్తారు. మృగశిర కార్తె రోజు న రైతులు దేవుని ప్రార్థిస్తూమంచి వర్షాలుకు రవాలనికోరుకుంటారు. సాంప్రదాయాలు మరియువిశ్వా సాలు తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తిక జరుపు కుంటారు కొన్ని ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన విశ్వకర్మ రాష్ట్ర యువజన అధ్యక్షులు ఉదారపు నరసింహ చారి



వీణవంక ప్రతినిధి, జూన్ 7( తెలంగాణ పత్రిక).
కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వావిలీల సత్యనారాయణ ని, విశ్వకర్మ రాష్ట్ర యువజన అధ్యక్షులు ఉదారపు నర్సింహా చారీ మరియు వీణవంక మండల విశ్వకర్మ అధ్యక్షులు శ్రీరామోజు రామ్మూర్తి ఆధ్వర్యంలో వీణవంక మండల విశ్వకర్మ కుల బాంధవులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అలాగే, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ఉదారపు నర్సింహా చారీ తెలంగాణ ప్రభుత్వానికి, జిల్లా మంత్రులకు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వకర్మల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేణు రవి, ములుపొజు బ్రహ్మాచారి, ముగల వెంకటాచలం, సజ్జనపు ప్రవీణ్ కుమార్, మడిపల్లి రాకేష్ మరియు ఇతర కుల బంధువులు పాల్గొన్నారు.

## రాజీవ్ సగృహ ధరణి టౌన్షిప్ లో సత్వరమే మౌలిక వసతులు కల్పించాలి



కామారెడ్డి, జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనిశుభం కన్వెన్షన్ లో రాజీవ్ సగృహ ధరణి టౌన్షిప్ ప్లాట్ యజమానులు సమావేశమైనారు. ప్రభుత్వము 2022 సంవత్సరం నుండి 5 దఫాలుగా ధరణి వెంచర్ లో ఓపెన్ యాక్షన్ ద్వారా ప్లాట్లు అమ్మడం వలన 350 పైగా ప్లాట్లను యజమానులు కొనుగోలు చేసినారు. దాదాపు 50 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ప్లాట్ల ద్వారా ఆదాయం వచ్చినది. ప్రభుత్వ అధికారులు వేలం ప్రకటన సమయమున ఆరు నెలల్లో కనీస సదుపాయాలు అన్ని కల్పిస్తామని హామీ ఇచ్చినారు. నాలుగు సంవత్సరాల నుండి ఇప్పటివరకు వెంచర్ లో కనీస మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ శక్తి, మంచినీరు, బి.టి రోడ్లు, మురుగు నీటి కాలువలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, వీధి దీపాలు పార్కులు మొదలైన వసతులు కల్పించక పోవడంతో తమను మోసం చేసిందని, వేలంపాటలో ఇండ్లు, ప్లాట్లు కొన్న బాధితులు బ్యాంకులలో ఈఎంఐ లు కట్టలేక, సొంత ఇండ్లు లేక రూపాయి రూపాయి కూడబెట్టిన డబ్బులతో సొంతింటి కల నెరవేరుతుందని ప్రభుత్వ వెంచర్ అనే నమ్మకంతో కొన్నడంతో అటు లోన్లు కట్టలేక ఇటు బయటకిరాయి కట్టుకుంటూ అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఆర్థికంగా కుంగి పోతూ ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని తక్షణమే ప్రభుత్వం ధరణి వెంచర్లో కనీస మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని వెంచర్ గౌరవాధ్యక్షులు కైలాస్ రాజేశ్వర్, అధ్యక్షులు రాజనర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి జస్వంత్ రావు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, శివ రాజయ్య, కేదార్నాథ్, శ్రీధర్, అనిల్, మోహన్ రెడ్డి, భుజంగరావు, రాజగంభీర్ రావు తో పాటు వెంచర్లోనీ ప్లాట్ లు, ఇళ్ళ యజమానులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు

ఓదెల జూన్ 07తెలంగాణ పత్రిక



పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ పుణ్యక్షేత్రం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం ఆలయానికి భారీగా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం నుండి స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు వివిధ జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు వచ్చి స్వామివారికి పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు. కోడెను కట్టుట గండ దీపం అభిషేకాలు అర్చనలు చేసి స్వామివారి ముక్కులు తీసుకున్నారు అనంతరం బంగారు పోచమ్మ మదరం పోచమ్మ దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు కోరుకున్న వారికి కొంగుబంగారమైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం స్వామివారి శివనామస్మరణతో మార్మోగింది అత్యధికంగా భక్తులు చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు పిలిస్తే పలికే దేవుడు మల్లన్న అడుగుతే వరం ఇచ్చే స్వామి మల్లన్న అని భక్తుల అపార నమ్మకం అంతేకాకుండా ప్రతి సంవత్సరం స్వామివారికి మొక్కులు చెల్లించుకొని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

# పేసా చట్టం వర్క్ షాప్ కు బత్తులపల్లి సర్పంచ్ ఈసం పుష్ప కు ఆహ్వానం

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 7. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, హైదరా బాదులోని తెల ంగాణ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వ ర్యంలో, రాజేంద్ర నగర్ లో ఈనెల 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు పేసా చట్టం 2026 పై నిర్వహించే వర్క్ షాప్ కు మహ బూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పరి ధిలోని బత్తులపల్లి సర్ప ంచ్ ఈసం పుష్ప కు ఆహ్వా నం అందినట్లు ఆమె తెలిపారు. ఈ అవగాహన సదస్సు వర్క్ షాప్ లో తెలంగాణ రోడ్డు మ్యాప్, ఆదివాసి సాంప్రదాయ చట్టాలు సామర్థ్య అభివృద్ధి, ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిరక్షణ గ్రామసభల బలోపేతం, ఆదివాసులకు రక్షణ స్థానిక స్వయంపాలన బలోపేతంపై విస్తృతంగా చర్చించడం జరుగుతుందని, వర్క్ షాప్ నిర్వాహకులు తెలిపినట్లు సర్పంచ్ ఈసం పుష్ప పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే పేసా చట్టం వర్క్ షాప్ కు తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి అవగాహన సదస్సులలో పాల్గొనడం వల్ల అనేక గేయాలు తెలుసుకోవచ్చుని ఆమె పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కు పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, కమిషనర్, ఐఏఎస్ అధికారులు, ప్రొఫెసర్లు హాజరవుతారని బత్తులపల్లి సర్పంచ్ శ్రీమతి ఈసం పుష్ప తెలిపారు.

# కోనాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అధికారులు



కామారెడ్డి , జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కోనాపూర్ గ్రామంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులు సమీక్ష నిర్వహించారు లబ్దారులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెలు గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించే ందుకు తీర్మానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఎంపీడీవో పూర్ణ చంద్రం వివిధ శాఖల అధికారులు గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సై ను సన్మానించిన పాత్రికేయులు




కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 7.

కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా జి .శ్రీనివాస్ ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ (భారతి చానల్) ఆధ్వర్యంలో పాత్రికేయుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఆయనతో పరిచయాలను చేసుకుంటూ మండల కేంద్రంలోని పలు సమస్యలపై ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మొరం ఇసుక తవ్వకాలు అనుమతి లేకుండా రవాణా చేపట్టినచో కట్టిన చర్యలు తప్పవని పాత్రికేయులతో తెలిపారు. తహసిల్దార్ వద్ద అనుమతులను పొంది ట్రాక్టర్ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం తరపున చేపట్టే పనులకు ఇసుక మోరం తవ్వకాలను చేపట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కంటి కృష్ణ కుమార్,ఎడ్డెడి అనిల్, గాయక్వాడ్ రాము,ప్యాట్ల పెంటయ్య,బూరుబోయిన సాయిలు,పుప్పల సైదయ్య ఎన్నేవార్ రాజు,పబ్బ నవీన్, గంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి గుండె చప్పుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

-ఆయన పాటలు సజీవంగా ఉంచుదాం.

-డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 7





పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్గీయ గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, "40 వేలకు పైగా పాటలు పాడి తెలుగు జాతిని అలరించిన మహనీయుడు ఎస్పీబాలు. ఆయన గొంతులో తెలుగు భాష పలికిన తీరు, ఉచ్చారణ ప్రపంచానికి ఆదర్శం. కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా అందరి గుండెల్లో నిలిచిపోయిన అజరామరుడు. అలాంటి మహానుభావుడి జయంతి జరపడం మనందరి బాధ్యత" అని అన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ, "నేటి యువతకు ఎస్పీబాలు స్ఫూర్తి. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కేవలం టాలెంట్‌తో ప్రపంచ స్థాయికి ఎదిగారు. ఆయన పాటలు వింటూ పెరిగిన తరం మనది. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా బాలు జయంతి నిర్వహించి కొత్త కళాకారులను ప్రోత్సహిస్తాం" అని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న,యూత్ జిల్లా అధ్యక్షులుచీకటి కార్తీక్,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, స్థానిక కళాకారులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్

-పొగాకుకు దూరంగా ఉండండి..

-డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్..

చండూరు తెలంగాణ పత్రిక జూన్ 7






చండూరు స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో స్థానిక చండూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్ ను గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ గారు (క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు) మరియు డాక్టర్ శిరీష గారు (బ్రెస్ట్ సర్జరీ స్పెషలిస్ట్) సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌ను ఉద్దేశించి డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ పొగాకు క్యాన్సర్‌కు కారకమని, పొగాకు వల్ల నోటి క్యాన్సర్ వస్తుందని తెలియజేయడం జరిగింది. కావున ప్రజలందరూ పొగాకును విడనాడాలని సూచించారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే భయపడవలసిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. ఈ క్యాంపులో మహిళలు ఎక్కువ పాల్గొన్నారని, వీళ్ళందరికీ టెస్టులు చేశామని మూడు రోజుల్లో ఫలితాలు వచ్చిన తర్వాత ఎంతమంది పేషెంట్లు ఉన్నారో తెలుస్తుందని తెలిపారు. అలాగే ఈ క్యాంప్‌ను ఉద్దేశించి చండూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి పదివేల రూపాయల పరీక్షలను ఉచితంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అదేవిధంగా భవిష్యత్తులో వివిధ రకాల ఉచిత మెగా క్యాంపులను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ మేనేజర్ సుమన్, కోడి గిరిబాబు, కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం.. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల ఆనందం

-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ చంద్రశేఖర్

వేములపల్లి జూన్ 7 (తెలంగాణ పత్రిక):-





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఆదివారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన 14 మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు పూర్తి చేయడంతో, వారి నూతన గృహాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వరంగా మారిందన్నారు.ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ ఒక విప్లవాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల కోసం పనిచేసే నాయకులకే ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరిం చేందుకు నిర్వహిస్తున్న "జనంతో మాట -- పల్లెబా ట" కార్యక్రమం అభినందనీయమని పేర్కొ న్నారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామని తెలిపా రు.జిల్లాలో 931 మహిళా భవనాలు మంజూరై ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని, అలా చేయడం వల్ల నేల సారంతో పాటు జీవ వైవిధ్యం దెబ్బతింటుందని సూచించా రు.మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని, సన్న ధాన్యాల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐ పి ఎన్ డి ప్రసాద్, తహసీల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్, ఉపసర్పంచులు షాలెం రాజు, గంట స్వాతి నరసయ్య, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ దేశబోయిన రవికుమార్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, టీవీటీ ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, తిరుపతమ్మ దేవాలయ నిర్మాణకర్త ఎలగపల్లి వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు వరంగా 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్' 8న కొత్తగూడెం క్లబ్‌లో లాంచ్ కార్యక్రమం

-విజయవంతం చేయాలని భూపతి శ్రీనివాసరావు పిలుపు

కొత్తగూడెం, జూన్ 7: తెలంగాణ పత్రిక)




నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్ కార్యక్రమాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు భూపతి శ్రీనివాసరావు కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, అధ్యయన సామగ్రి, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లోని రైటర్ బస్తీలో నిర్వహించనున్న "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ అండ్ అవగాహన కార్యక్రమం"ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత, ఉద్యోగార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగ సాధనలో యువతకు ఈ యాప్ ఉపయోగకరంగా మారుతుందని, పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఇది దోహదపడుతుందని భూపతి శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి

-ఎన్నో పోరాటాల ఫలితమే తెలంగాణ
-నెత్తురు పారిన నెలల్లో నీళ్ళు పారించింది కేసీఆర్..
-కరెంట్ కష్టాల నుండి 24 గంటల కరెంట్ ను అందించింది కేసీఆర్
-రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లు సాధించడం ఖాయం
-మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 7 ( తెలంగాణ పత్రిక )

రెండున్నరేళ్ల రేవంత్ రెడ్డి పాలన చూసిన తర్వాత, కాంగ్రెస్ పోవాలి. కేసీఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటూనరని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, విద్యార్థులను పూర్తిగా నిరాశపరిచిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లకు సాధించి అధికారంలోకి వస్తామన్నారు . రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఎరువుల సరఫరాలో విఫలమైందని, ఫలితంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు పథకానికి ఎగనామం పెట్టిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎప్పుడూ ఎరువుల కొరత రాలేదని, రైతులు వ్యవసాయ పనులు సజావుగా చేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం రైతులు ఎరువుల కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతు బీమా పథకం అమలు నిలిచిపోయిందని హరీశ్‌రావు విమర్శించారు. రైతు కుటుంబాలకు భరోసా కల్పించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.రైతులు పండించిన మక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని, దీంతో రైతులు స్వయంగా బస్తాలు కొనుగోలు చేసి పంటను నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. కళ్లాల్లో ధాన్యం పేరుకుపోయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, విద్యార్థులను పూర్తిగా నిరాశపరిచిందని, ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో ఈ పాలనపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పోవాలి..కేసీఆర్ రావాలి అనే నినాదం మార్మోగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని



రంగంపల్లిలో గల తిరుమల గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి,కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలతో కలిసి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బంధు,రైతు బీమా వంటి కీలక సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచిపోయాయని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ ఈ ప్రభుత్వం అటకెక్కించిందని, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఆపేసి 30 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు.కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతుబంధు నిధులు ఆపకుండా 11 విడతల్లో రూ.73వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తే,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాసంగి పంటకు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు.ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్లు వేసి చెప్పిన రూ.2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని, రుణమాఫీ కోసం రూ.35 వేల కోట్లు అవసరమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,బడ్జెట్‌లో కేవలం రూ. 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి రైతులను దగా చేసిందని ధ్వజమెత్తారు.ఎల్ఐసీకి ప్రీమియం కట్టకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా రైతు బీమా పథకాన్ని నిర్వీర్యం చేశారని,చనిపోయిన 3వేల మంది రైతుల కుటుంబాలకు ఐదు లక్షల సాయం అందకుండా ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రహస్యంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 8 ద్వారా రైతు డిస్కాం ఏర్పాటు చేసి, కేసీఆర్ ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్‌కు రేవంత్ రెడ్డి ఉరివేయబోతున్నారని హరీష్ రావు హెచ్చరించారు.ఈ విధానం అమల్లోకి వస్తే వ్యవసాయానికి కేవలం పగటిపూట 7 నుండి 8 గంటలు మాత్రమే సోలార్ విద్యుత్ వస్తుందని, రాత్రి వేళల్లో కరెంట్ ఉండదని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి తాను రైతు బిడ్డనని చెప్పుకుంటూనే ఉన్న కరెంట్ ఊడగొడుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతి మండలానికి గోడౌన్లు కట్టించి ఎప్పుడూ ఎరువుల కొరత రాకుండా చూశామని,కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఎరువుల సరఫరాలో విఫలమవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎరువుల కోసం లైన్లలో నిలబడి లాఠీచార్జీలు తినే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో రైతులు పండించిన వడ్లు, మక్కజొన్నను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, 45 రోజుల పాటు కళ్లాల్లోనే ధాన్యాలు పేరుకుపోయినా స్పందించడం లేదని దుయ్యబట్టారు. చాలా చోట్ల సంచులు దొరకక రైతులు స్వయంగా బస్తాలు కొనుగోలు చేసి పంటను నిల్వ చేసుకోవాల్సిన దుస్థితి వచ్చిందని,కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగితే,కాంగ్రెస్ వచ్చాక రైతు గౌరవంతో పాటు భూమి విలువ కూడా పడిపోయిందని ఆరోపించారు.హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతూ రేవంత్ రెడ్డి నయా హిట్లర్ లా వ్యవహరిస్తున్నారని హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వయంగా రేవంత్ రెడ్డే తనకు హిట్లర్ అంటే ఇష్టమని, హిట్లర్‌ను చూసే హైడ్రా తెచ్చానని చెప్పుకోవడం ఆయన అహంకారానికి, నెత్తికెక్కిన అధికారం మత్తుకు నిదర్శనమన్నారు. నాడు పేదల బతుకులను ఊచకోత కోసిన హిట్లర్‌కు పట్టిన గతే ఈ నయా హిట్లర్ రేవంత్ రెడ్డికి పడుతుందని, తెలంగాణ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసే అవినీతి, అరాచకాలకు భవిష్యత్తులో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు కూడా ప్రజలకు తలదించుకుని క్షమాపణలు చెప్పుకోవాల్సి వస్తుందని అన్నారు.ఒకపక్క ఇచ్చే పథకాలు ఎగ్గొడుతూనే,మరోపక్క భూముల రిజిస్ట్రేషన్ ఫీజులు,మోటార్ సైకిల్ టాక్స్, మద్యం ధరలు,ఆర్టీఏ టాక్స్‌లు పెంచి ప్రజలపై విపరీతమైన భారం మోపారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తల కిందికి పెట్టి కాళ్ళు మీదికి పెట్టినా మళ్లీ గెలిచేది లేదని,రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే సరైన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిరుమల రాకేష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈద శంకర్ రెడ్డి, సి.సత్యనారాయణ రెడ్డి,రఘువీర్ సింగ్,గంట రాములు యాదవ్, మమతా రెడ్డి,ఎర్రోళ్ల శ్రీనివాస్,కటారి రేవతి రావు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తోపాటు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో కీర్తి తెచ్చిన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం

ఓదెల జూన్ 07 తెలంగాణ పత్రిక

ఫోటో గ్రాఫ్లో తన స్టైలే వేరు తను కెమెరా పట్టిందంటే అవార్డు రావాల్సిందే పోటికి దిగిందంటే బహుమతి గెలుచుకోవాల్సిందే అతడు మాస్టర్ ఫోటో స్టూడియో అధినేత ఇరుకుల్లా వీరేశం స్టైల్ ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం మరోసారి జాతీయస్థాయిలో తన ప్రతిభను చాటుకొని ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ మాదాపూర్ లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటిషన్ అండ్ ఎగ్జిబిషన్--2026లో ఆయన తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా రూ.20 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చేతుల మీదుగా స్వీకరించారు. దేశవ్యాప్తంగా కళాకారులు పంపించిన 820 కళాఖండాల్లో జ్యూరీ సభ్యులు ఎంపిక చేసిన 250 ఉత్తమ కళాఖండాలు ప్రదర్శనకు ఎంపిక కాగా, వాటిలో వీరేశం రూపొందించిన



ఛాయాచిత్రం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒడిశాలో గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఛాయాచిత్రానికి ఈ పురస్కారం దక్కింది. ఫోటోగ్రఫీ రంగంలో ఇప్పటికే అంతరాజతీయ, జాతీయ స్థాయిల్లో అనేక పురస్కారాలు అందుకున్న వీరేశం, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 5వ ఎడిషన్ పోటీల్లో కూడా తృతీయ బహుమతి సాధించడం విశేషం. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ, సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు దేశంలోని ప్రముఖ కళాకారులతో పోటీపడి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఫోటోగ్రఫీ



తనకు ప్రాణమని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రకృతి అందాలు, పండుగలు, గిరిజనుల జీవన విధానాన్ని చిత్రీకరిస్తున్నానని తెలిపారు. ఒక ఫోటో వెయ్యి భావాలను పలికిస్తుందని పేర్కొంటూ, ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, జేఎన్ఎఫ్ఏయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ ఆనంద్ గడప, చిత్రమయి ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓనిలా వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మంగపేట,జూన్07(తెలంగాణ పత్రిక)

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మల్లయ్య ప్రథమ పుత్రుడు ప్రభాకర్ సౌజన్య పుత్రురాలు జాన్సీ ఓనిలా వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారిని జాన్సీ ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్విరాధించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి రాసకొండ సోమయ్య నీటి సంఘం మాజీ డైరెక్టర్ గడ్డం శ్రీహరి రైతు బందు మాజీ డైరెక్టర్ పన్నాల కొండాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పూజారి వెంకన్న సోమ శ్రీనురెడ్డి నాగ భూషణం గౌడ సంఘం పెద్ద మనుషులు గడ్డం పరమేష్ మండల వెంకన్న నక్క శ్రీనివాస్ నల్లబోలు వెంకటరెడ్డి సోమ సమ్మి రెడ్డి పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

-సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్

వీణవంక ప్రతినిది, జూన్ 7(తెలంగాణ పత్రిక ).



కేంద్ర ప్రభుత్వం తాజాగా డొమెస్టిక్ సిలిండర్ పై 29 రూపాయలు పెంచిందని వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం మూడు నెలల కాలంలో రెండుసార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. బిజెపి పాలనలో అచ్చే దినాలు రాలేదని చచ్చే దినాలు వచ్చాయన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నెలవారి బడ్జెట్ ను తలకిందులు చేసిందన్నారు. దేశభక్తి పేరుతో దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. సామాన్యులపై మోయలేని అధిక బారాలు వేస్తుందని, ఆర్థిక అసమానతలు వేగంగా పెరుగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి సామాన్యులకు మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించాలన్నారు.ఒకవైపు ధరల పెరుగుదల మరోవైపు గ్యాస్ సిలిండర్ ఆన్లైన్లో బుక్ చేసి 20 రోజులు దాటిన వినియోగదారునికి సిలిండర్ అందడం లేదన్నారు. లేని యెడల ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

# 9న కామారెడ్డిలో కూచిపూడి కళాక్షేత్రం వార్షికోత్సవం

-ప్రముఖుల అతిథులుగా పాల్గొంటారు

కామారెడ్డి, జూన్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల కూచిపూడి కళాక్షేత్రం వార్షికోత్సవం ఈ నెల 9న మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని కూచిపూడి కళాక్షేత్రం ఫౌండర్ వంశీ ప్రతాప్ గౌడ్ వంశీ ప్రతాప్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకుడు జనగామ తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, అతిథులుగా పితాని రామకృష్ణ గౌడ్ ఫిలిం ఛాంబర్ చైర్మన్, చలనచిత్ర నటులు ఇంద్రజ, బుల్లితెర నటుడు అభి, జానపద గీత రచయిత గాయకుడు మిట్టపల్లి సురేందర్ లు పాల్గొంటారని ఈ కార్యక్రమాల్లో మేధావులు కవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కళాక్షేత్రం ఫౌండర్ కోరారు.

# అకాల వర్షాలు పడకుండా వేసిన ముడుపులు విప్పిన పండితులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో అకాల వడగండ్ల వర్షాలు పడకుండా ముడుపు వేసి ఆ ముడుపును ఆలయంలో వేద పండితులచే రైతులు మధ్య ఆదివారం రోజున ముడుపు విప్పి స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు మండల కేంద్రంలో శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ప్రతి ఏటా పంటలు పొట్ట దశలో ఉన్న సమయంలో గ్రామ రైతులు అకాల వడగండ్ల వర్షాలు పడకుండా ముడుపు వేస్తారు అలాగే ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్ రైతుల ఆధ్వర్యంలో ముడుపులు వేసి గ్రామంలో పూర్తిస్థాయిగా పంటలు కోసి కొనుగోలు పూర్తయిన తర్వాత సీతారామచంద్ర స్వామి ప్రత్యేక పూజలు చేసి రైతులు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ముడుపు విప్పి ఉత్సవమూర్తులను గ్రామంలో పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నర్సా గౌడ్ మాట్లాడుతూ గరుడసేవ అనంతరం అకాల వర్షాల వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పండించిన పంట ధాన్యము క్షేమంగా ఇంటికి చేరి లాభము దేవుని కర్ణ ఉండాలని వందలాది సంవత్సరాలుగా సీతారామస్వామి ఆలయంలో ముడుపు కట్టడం సీతారామచంద్ర స్వామి ఆశీస్సుల వల్ల పంటలు ఎలాంటి నష్టం కలగకుండా ఉండడంతో వల్ల రైతులందరూ ప్రజల సమక్షంలో ఆలయంలో ముడుపు విప్పి గరుడసేవపై స్వామివారిని ఊరేగించారని సాసితారామస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి..
-అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి..
-రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో, ఖమ్మం నగరంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



జూన్ 7 ఖమ్మం తెలంగాణ పత్రిక

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) మ్యాపింగ్ లో అనామలీస్ ల సవరణకు బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రఘునాథ పాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ఖమ్మం నగరంలో రెండవ డివిజన్ పాండురంగాపురంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగహన కల్పిస్తూ సరైన వారి తండ్రి, తల్లి, నాన్నమ్మ, తాతయ్య ఓటర్ల కార్డులతో మ్యాపింగ్ చేయాలని సూచించారు.
అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని, సూపర్వైజర్, అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 25 నుంచి జులై 24 వరకు నిర్వహిస్తామని, డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మందుల ఖర్చులకై ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు



ఏటురునాగారం:జూన్ 7 తెలంగాణ పత్రిక న్యూస్

ఏటురునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఏటురూనాగారం గ్రామానికి చెందిన జాడి సమిరెడ్డి, సారమ్మల కుమార్తె వైద్యం, మందుల ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ గారు వెంటనే స్పందించారు.సర్పంచ్ గారి ఆదేశాల మేరకు ఐదో వార్డు మెంబర్ కొండాయి చిన్ని గారు మరియు మండల నాయకులు బాలిక నివాసానికి వెళ్లారు . అక్కడ బాలిక తల్లిదండ్రులైన జాడి సమిరెడ్డి - సారమ్మలను పరామర్శించి, సర్పంచ్ గారి తరపున మందుల ఖర్చులకై తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, తాళ్ల పెల్లి మోహన్, శ్రీను, జాడి హరిబాబు, రామటెంకి రాజ్ కుమార్, కుమ్మరి నరేష్, రాజేష్, కుమ్మరి బాబు, సమ్మయ్య, కుమ్మరి చందద్రావు, కొండాయి ప్రశాంత్, కుమ్మరి నర్సింగరావు, అంజి నీరజ్, గడదాసు శశి, తదితరులు పాల్గొనడం జరిగింది

# నర్మాలలో కన్నుల పండుగల జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ







గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం కాంగ్రెస్ సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన లు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, , మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలేలు భారత సమాజంలో సామాజిక చైతన్యానికి, విద్యా వికాసానికి మార్గదర్శకులని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజంలో సమానత్వం నెలకొల్పడం కోసం వారు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయని కొనియాడారు.సమాజంలోని ప్రతి ఒక్కరు వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత మహనీయుల జీవితాలను అధ్యయనం చేసి వారి స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.నర్మల గ్రామంలో మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా వారి గొప్ప సేవలను భావితరాలకు చాటిచెప్పే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ బంగ్లా రాజు గౌడ్, గౌరీ శంకర్, దేవసాని కృష్ణ మల్లేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ , టేకుమల్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, సర్వోత్తమ్ దేవా గౌడ్, చంద్రం యాదవ్ శ్రీనివాస్ చారి నర్సింలు శ్రీనివాస్ గౌడ్ నవీన్ రాజేష్ అనిల్ ఛత్రబోయిన రాజు, గుర్రాల దేవరాజు, కన బోయిన సౌజన్, పిట్ల మహేష్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, యువకులు, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన కన్నాపూర్ జట్టు




-బహుమతులు ప్రదానం చేసిన అతిథులు ఎస్ ఐ,సిటిఓ, మాజీ వైస్ ఎంపీపీ...





వీణవంక ప్రతినిధి, జూన్ 7(తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలం కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం ఫైనల్ మ్యాచ్ వీణవంక వర్సెస్ కన్నాపూర్ మధ్య జరుగగా, కన్నాపూర్ జట్టు విజయం సాధించి, విజేతగా నిల్చింది.వీణవంక జట్టు రన్నర్ గా నిల్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధితులు గా మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భానుచెందర్,వీణవంక ఎస్ ఐ ఆవుల తిరుపతి,గద్వాల్ సిటీఓ విజయ్ కుమార్ లు హాజరు అయి బహుమతులు ప్రదానం చేశారు.విన్నర్ జట్టు కు ట్రోఫీ రూ.15,000, రన్నర్ జట్టు కు ట్రోపి రూ 10,000 ల ను అందజేశారు.అతిధులు మాట్లాడుతూ...వేసవి లో యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సరైన సమయం అని, యువత డ్రగ్, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆటల పై, చదువు పై దృష్టి సారించలాన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ రంజిత్, వార్డు సభ్యులు శ్రీకాంత్, అనిల్,శ్రీనివాస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు అశ్విన్ రావు మృతి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 07 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు చిక్కాల అశ్విన్ రావు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కుమారుడి అకాల మరణంతో చిక్కాల రామారావు కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, అశ్విన్ రావు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. శనివారం రక్తపోటు (బీపీ) అధికంగా పెరగడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆదివారం కన్నుమూశారు.అశ్విన్ రావు చిన్న వయస్సులోనే మృతి చెందడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు మరియు అభిమానులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు వెళ్లి చిక్కాల రామారావును పలువురు నాయకులు పరామర్శించారు.వైద్యులు అశ్విన్ రావు పరిస్థితి విషమంగా ఉందని, కోలుకునే అవకాశాలు లేవని తెలిపిన నేపథ్యంలో కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకొచ్చినట్లు సమాచారం. వారి ఈ నిర్ణయాన్ని పలువురు అభినందిస్తున్నారు. అశ్విన్ రావు అంత్యక్రియలు సోమవారం సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని వారి స్వగృహం వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అశ్విన్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు.



# తెలంగాణ పోరాడి సాధించిన బీసీలకు సామాజిక న్యాయం జరగలేదు

-బీసీలకు ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దాం బేరి రామచంద్ర యాదవ్.
-ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి.
-బీసీ ఐక్యవేదిక లో బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్.



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం జూన్ 07.

బీ.సీ.కులాల బీ. సీ.సంఘాల తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యాలయం శేరిలింగంపల్లి నేతాజీ నగర్ గుల్మోహార్ పార్క్ లో రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చంద్రయాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గంలో ఇంకొంతమంది ముఖ్యులను చేర్చుకొని ఐక్య వేదిక బలోపేతంగా తయారుచేసి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయం కొరకు పోరాటాలు చేసి బీసీలకు ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దామని బేరి రామ్ చంద్రయాదవ్ పిలుపునిచ్చారు. ఆశయం, పేద్దలు, యువత అనేక మంది ప్రసంగిస్తూ న్యాయ పోరాటానికి సిద్ధం అని మద్దతు పలికారు. . ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం అయ్యేవరకు పోరాటం చేస్తామని ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్నింట బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ ఉద్యమంలో భాగస్వాములై మీరందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ సాధించినను సామాజిక న్యాయం ఇంతవరకు లేదు. నిరుపేదలు పేదలుగానే ఉన్నారు అగ్రవర్ణాల వాళ్లే ఏలుచున్నారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఇవ్వలేదు అందుకని న్యాయపోరాటం తప్పదు ప్రతి ఒక్కరు కూడా ఈ బిసి ఉద్యమం న్యాయం కోసం పోరాటంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాడుదామని తెలుపడం జరిగింది. బీసీలకు బడ్జెట్లో మేమెంతో మాకంతబడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సంగారెడ్డి బీ.సీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఓ.నర్సింహులు, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పెద్దలు వెంకటేశ్వర్లు, జిన్నారం మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, బహుజన జే.ఏ.సీ వైస్ చైర్మన్ నర్సింగ్ రావు మిగతా ముఖ్యులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ కార్యవర్గంలో కొంతమంది ముఖ్యమైన వారిని చేర్చుకొని పాత పది జిల్లాల్లో బీసీ ఐక్యవేదిక కార్యవర్గాలు ఏర్పాటు చేసి పోరాటం చేద్దామని సామాజిక ఆర్థిక మరియు అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే విధంగా ఉద్యమిద్దామని పిలుపునివ్వడం జరిగింది. కార్యవర్గ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు సంగారెడ్డి జిల్లా బిసి అధ్యక్షులు నర్సింలు యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బహుజన చేసి వైస్ చైర్మన్ నర్సింగ్ రావు నాన్నకు రామ్ గూడ సురేష్ కుమార్, జిన్నారం నర్సింగ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు మున్నూరు కాపు సంఘం సందీప్ మనోజ్ ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్, శేరిలింగంపల్లినాయి బ్రాహ్మణ అధ్యక్షులు సంఘం తెలుగు యువత తదితరులు పాల్గొని నర్సింగరావు పాటతో మరియు వందన సమర్పణతో కార్యవర్గ సమావేశం ముగిసింది.

# అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలి






-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
-రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం...
-రూ. 33 కోట్లతో రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ..
-50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి..

జూన్ 7 ఖమ్మం తెలంగాణ పత్రిక

ముదిగొండ:- క్షేత్ర స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో గడువులోగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామంలో రూ.3.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ముదిగొండ మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈఆర్‌వో (ERO) కార్యాలయ భవనానికి, మండలంలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారుల అభివృద్ధి పనులకు కూడా ఉప ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని, గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ భవనం భవనం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందించేందుకు ఈఆర్ఓ భవనం దోహదపడనుందని అన్నారు. ముదిగొండ మండలంలో 33 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణం పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు జాతీయ రహదారులతో అనుసంధానం బలోపేతం కానుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ


ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..
విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు..
భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం..
2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యం..
ప్రత్యేక రైతు డిస్కం ద్వారా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు..
రాష్ట్రంలో 85 గ్రామాలను సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తాం... గిరిజనుల భూములకు సోలార్ పంప్ సెట్ ఏర్పాటు..
ఖమ్మం పాకబండలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల..

జూన్ 7 ఖమ్మం తెలంగాణ పత్రిక

పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక వసతులను నిరంతరం విస్తరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ వద్ద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రంలోని కంట్రోల్ రూమ్, ఆధునిక పరికరాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రికి అధికారులు సాంకేతిక వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. 2023లో రాష్ట్ర పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,548 మెగావాట్లకు పెరిగిందన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని 85 గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోనకల్ మండలంలో సోలార్ ఆధారిత విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల భూముల సాగుదారులకు ఇందిరా గిరి జల వికాస పథకం క్రింద సుమారు 6 లక్షల ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 3,500 మెగావాట్ల మేర డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించలేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే వెంటనే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం ప్రతి నెల 1150 కోట్ల భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక రైతు డిస్కం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా లూజ్ వైర్లను వెంటనే బిగించే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాలు, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మరో ఐదు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపును వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లవాగుపై వెంటనే కొత్తబ్రిడ్జి నిర్మించాలి

-ముప్పు పొంచి ఉన్న రాళ్లవాగు బ్రిడ్జిలి
-ప్రజల ప్రాణాలకు ముప్పు బిజెపి నాయకులు



ములుగు ప్రతినిధి జూన్ 7 తెలంగాణ పత్రిక న్యూస్ :

ములుగు జిల్లావెంకటాపురం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్లే రహదారిలో ఏకన్న గూడెం దగ్గర రాళ్లవాగుపై నిర్మించినటువంటి బ్రిడ్జి శిథిలావస్థకు గురైంది రెండు సంవత్సరాలుగా భద్రాచలం నియోజకవర్గం ప్రజలు రవాణా సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు దీనిని గమనించిన వెంకటాపురం మండలం బిజెపి నాయకులు వంతెనను సందర్శించి మాట్లాడుతూ,, వచ్చేది వానాకాలం రవాణా స్తంభించకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా శిథిలావస్థ ఉన్నటువంటి వంతెనను చూసి ప్రత్యామ్నాయంగా వంతెనను నిర్మించాలని బిజెపి నాయకులు వెంకటాపురం మండల అధ్యక్షుడు రామేళ్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు,అలాగే జిల్లా ఉపాధ్యక్షులు కందుల రామ్ కిషోర్ జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు కావచ్చిన నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవర్తిస్తుంది, గత కొన్ని సంవత్సరాల నుంచి రహదారి నిర్మాణము వంతెన శిథిలావస్థకు చేరుకున్నా కూడా పట్టింపు లేదు భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు,భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వందీనిపై చొరవ తీసుకొని తొందరగా వంతెనను నిర్మించాలని కోరారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్ సాధన పల్లి విజయ్ కుమార్ మండల ఉపాధ్యక్షురాలు అంకాల దుర్గ కాలం సాయి ప్రసాద్ సోలం చంటి బాబు ప్రభాకర్ ఆలేం కృష్ణారావు బందా శివకృష్ణ మాటూరు ముత్తయ్య నరేందర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్రెడ్ పోచంపల్లి చేనేత వస్త్ర ప్రదర్శనకు చివరి రోజు భారీగా సందర్శకులు






తెలంగాణ పత్రిక జూన్ 7 యాదాద్రి భువనగిరి

పోచంపల్లి చేనేత వస్త్ర కళాకు ప్రత్యేక గుర్తింపు ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు ముగింపు కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి చేతుల మీదుగా ఎగ్జిబిషన్ లో స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు త్రెడ్ పోచంపల్లి హైటెక్స్‌లో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర్శనకు మూడు రోజుల పాటు సందర్శకులు భారీగా తరలివచ్చారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాలు, పోచంపల్లి ప్రత్యేక ఉత్పత్తులు, చేతి వృత్తిదారుల కళాఖండాలను ఆసక్తిగా వీక్షించి కొనుగోలు చేశారు. ప్రదర్శనలో మహిళలు, యువత, ఉద్యోగులు, చేనేత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోచంపల్లి చేనేతకు ఉన్న ప్రత్యేకతను ప్రతిబింబించే చీరలు, డ్రెస్ మెటీరియల్స్, హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులు, సంప్రదాయ హస్తకళ వస్తువులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సందర్శకులు మాట్లాడుతూ, చేనేత ఉత్పత్తులను నేరుగా తయారీదారుల నుండి కొనుగోలు చేసే అవకాశం లభించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా చేనేత కార్మికులకు ప్రోత్సాహం లభించడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. మూడు రోజుల పాటు విజయవంతంగా సాగిన ఈ చేనేత వస్త్ర ప్రదర్శనకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రదర్శనలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సందర్శకులు నిర్వాహకులను కోరారు. చేనేత రంగాభివృద్ధికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జడ్పీ సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏడి జౌళి చేనేత అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూలై 18 నుండి 23 వరకు జనగామలో మహా సుదర్శన యాగం

తెలంగాణ పత్రిక : జూన్ 7 జనగామ



జనగామ జిల్లా కేంద్రం బాణాపురం లో నెలవై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ పుష్కర వేడుక సందర్భంగా మహా సుదర్శన యాగం నిర్వ హిస్తున్నట్లు దేవాలయ ప్రధాన అర్చకులు, యాదాద్రి దేవస్థానం, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆస్థాన సిద్ధాంతి శ్రీ తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య తెలిపారు. మూడు పుష్కరాల క్రితం బాణాపురంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల పాలిటి కొంగు బంగారమై ఆరాధనలు పొందుతున్న తరుణంలో శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణ లో జరుగుతున్న తృతీయ పుష్కర ప్రయుక్త సర్వారిష్ట శాంతి, గ్రహణక్షత్రానుకూలత సిద్ధిప్రద మహాసుదర్శన యాగ మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడతాయి, కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులు, వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందగలరని ఆకాంక్షిస్తూ సిద్ధాంతి ఆహ్వానిస్తున్నారు. కార్యక్రమం వివరాల గురించి వివరిస్తూ జూలై 18 శనివారం సాయంత్రం శ్రీ విష్వక్సేనారాదన తో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 19 న ఉదయం 10 గం. ల నుండి సంతానార్థులకు వివాహ ఆరోగ్యం కొరకు శ్రీ వైనతేయ యిష్టి శ్రీ స్వామివారిచే మంత్రోపదేశములు, సమాశ్రయణములు జరుగును. 20 ఉదయం 10 గం.లకు వృద్ధ దంపతి ఆరాధన సాయంత్రం 6 గం. లకు కవిసమ్మేళనం లో కవులు శ్రీ భగవత్ రామాంజులవారి వైభవాలపై కవితాగానం చేస్తారు అనంతరం శ్రీ స్వామివారిచే కవి పండిత సత్కారం జరుగును. 21 న ఉదయం 10 గం.లకు శ్రీ సుదర్శనేష్టి, శ్రీ సుదర్శన పెరుమాళ్ళ ఆరాధన. సాయంత్రం 6 గం. లకు నరసింహారావు బృందం చే భరతనాట్య ప్రదర్శన జరుగును. 23 గురువారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆరాధన మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణం, ఉత్సవ సమావర్తనోత్సవంలో రుత్విక్ సన్మానం, యజమానులకు మహదాశీర్వచనం తో వేడుకలుముగుస్తాయని తెలిపారు.

# విలేకరులను బెదిరిస్తే తస్మాత్ జాగ్రత్త

-మట్టి మాఫియా అక్రమాలపై వార్త రాసిన జర్నలిస్టుపై దూషణలు, బెదిరింపులు
-రేగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
-జర్నలిస్టులపై దాడులు,బెదిరింపులను సహించబోమని హెచ్చరిక




తెలంగాణ పత్రిక జూన్ 07 రేగొండ:


ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచిన మీడియా స్వేచ్ఛను హరించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జర్నలిస్టు నాయకులు హెచ్చరించారు. అక్రమాలను వెలుగులోకి తెచ్చే విలేకరులను బెదిరించడం, దూషించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని 'ఓ దినపత్రిక'లో ప్రచురితమైన కథనం నేపథ్యంలో ఆ పత్రిక రిపోర్టర్ ఇప్పకాయల సాగర్‌పై రాయపల్లి గ్రామానికి చెందిన అంకం రాజేందర్,గ్రామ సర్పంచ్ తాడం తిరుపతి తీవ్ర పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టును లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరమని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు.నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాపై దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఈ ఘటనపై జర్నలిస్టు ఇప్పకాయల సాగర్,పలువురు జర్నలిస్టు నాయకులతో కలిసి రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి రాతపూర్వక ఫిర్యాదు చేశారు. జర్నలిస్టును బెదిరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. జర్నలిజం శక్తి ముందు అహంకారం నిలవదు ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకుడు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...విలేకరులపై భౌతిక దాడులు,బెదిరింపులు,ఒత్తిళ్లు పెంచే ధోరణిని ఇకపై సహించబోమన్నారు.జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నాలు చేసే వారికి ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జిల్లాలో గతంలో కూడా జర్నలిస్టులను బెదిరించిన సంఘటనలు చోటుచేసుకున్నాయని,ఇకపై విలేకరుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఐక్యతే ఇటువంటి ఘటనలకు సరైన సమాధానమని,నిజం కోసం పనిచేసే విలేకరులను కించపరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు."నిజాన్ని అణగదొక్కే ప్రయత్నాలు ఎన్నటికీ విజయవంతం కావని,అక్రమాలు ఉన్నంతకాలం మా కలం ఆగదు" అని జర్నలిస్టు నాయకులు స్పష్టం చేశారు.

# ఏడాదిలోపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

-నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం
-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ పత్రిక జూన్ 7 ధర్మపురి ప్రతినిధి :





ధర్మపురి నియోజకవర్గం లోని ప్రతి ఎకరానికి సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఏడాదిలోపు నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో రూ. 7.65 లక్షలతో పెద్ద చెరువు తూము మరమ్మత్తు పనులకు మంత్రి అడ్లూరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో అనేక సాగు నీటి ప్రాజెక్టు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేయకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి అన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ. 1,000 కోట్లు అవసరమని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అంగీకరించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. నియోజకవర్గంలోని పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి లిఫ్ట్, మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపల్లి వరకు కాలువ పనులతో పాటు మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు ఏడాదిలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. "ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ" గొల్లపల్లి మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని 17 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయగా 72 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 26 లక్షల 12 వేల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. "పోచమ్మ బోనాల్లో పాల్గొన్న మంత్రి" గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైండ్ల పూజారులు మంత్రి గారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలను ఎల్లవేళలా పోచమ్మ తల్లి చల్లగా చూడాలని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ తో పాటు నాయకులు నిశాంత్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ తో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు నేరం కాదు

-తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

తెలంగాణ పత్రిక జూన్ 07 హైదరాబాద్:

ప్రజాస్వామ్యంలో పౌరుల భావప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది.ప్రభుత్వం లేదా రాజకీయ నాయకులపై సోషల్ మీడియాలో విమర్శలు చేసినందుకు మాత్రమే క్రిమినల్ కేసులు నమోదు చేయడం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది.ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికలో పోస్టులు పెట్టారనే కారణంతో ఓ రాజకీయ కార్యకర్తపై మూడు వేర్వేరు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఎన్.తుకారాంజీ ధర్మాసనం ఆ కేసులను కొట్టివేసింది.ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ విధానాలు,ప్రజాప్రతినిధుల పనితీరును




విమర్శించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని,ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కింద కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛలో భాగమని పేర్కొంది. సోషల్ మీడియాలో విమర్శనాత్మక పోస్టులు కనిపించిన వెంటనే పోలీసులు యాంత్రికంగా కేసులు నమోదు చేయకూడదని హైకోర్టు సూచించింది.పోస్టులు ఘాటుగా ఉన్నాయనే కారణంతో లేదా అసభ్యకరంగా అనిపించినంత మాత్రాన వాటిని క్రిమినల్ నేరాలుగా పరిగణించలేమని స్పష్టం చేసింది.అలాగే,'శ్రేయా సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ,కేవలం ఇబ్బందికరంగా లేదా అసౌకర్యంగా ఉన్నాయనే కారణంతో సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేయడం చట్టబద్ధం కాదని గుర్తుచేసింది.అయితే భావప్రకటనా స్వేచ్ఛకు కూడా పరిమితులు ఉంటాయని,పోస్టులు హింసను ప్రేరేపించేలా లేదా దేశ భద్రతకు ముప్పు కలిగించేలా ఉండకూడదని న్యాయస్థానం పేర్కొంది. విమర్శలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించడం అధికారంలో ఉన్నవారి బాధ్యత అని,చట్టాన్ని అడ్డుపెట్టుకొని భిన్నాభిప్రాయాలను అణచివేసే ప్రయత్నాలు చేయరాదని హైకోర్టు తన తీర్పు ద్వారా మరోసారి స్పష్టం చేసింది.

# పీఎంజే జువెలరీ షాప్ దోపిడీ కేసులో ముగిసిన నిందితుల పోలీస్ కస్టడీ




-ఆయుధాలు, మొబైల్ రికవరీ.
-బీహార్‌లో మరో కీలక నిందితుడు అరెస్ట్.
-వివరాలు వెల్లడించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.

తెలంగాణ పత్రిక జూన్ 07 కరీంనగర్ :

పీ.ఎం.జే జువెలరీ షాప్ దోపిడీ కేసులో ముగ్గురు ప్రధాన నిందితుల పోలీస్ కస్టడీ ముగిసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ అలం వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు పీఎంజే జువెలరీ షాప్ దోపిడీ కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు ప్రధాన నిందితులను పోలీసులు నాలుగు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. 03 వ తేదీ ఉదయం 11:00 గంటల నుండి 07 తేదీ ఉదయం 10:30 గంటల వరకు ఈ పోలీస్ కస్టడీ కొనసాగింది. పోలీస్ కస్టడీలో ఏ-1 సుబోధ్ సింగ్ తండ్రి ఈశ్వరి ప్రసాద్ సింగ్, నివాసం చిష్టిపూర్ గ్రామం, చాందీ పిఎస్, నలందా జిల్లా, బీహార్, ఏ-2 రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్ వయస్సు 41, నివాసం ఆసన్సోల్ సౌత్ పిఎస్, పశ్చిమ బర్ధమాన్ జిల్లా, పశ్చిమ బెంగాల్, ఏ-3 రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్ వయస్సు 23, నివాసం హిల్సా మండల్, నలందా జిల్లా, బీహార్ ఈ ముగ్గురిని విచారించినట్లు సీపీ తెలిపారు. పోలీస్ కస్టడీ సమయంలో పంచుల (సాక్షుల) సమక్షంలో నిందితులను సుదీర్ఘంగా విచారించగా, కీలకమైన ఆయుధాలు, మొబైల్ ఫోన్ రికవరీ అయ్యాయి. నిందితులు ఏ-2, ఏ-3 లు ఇచ్చిన సమాచారం మేరకు, వారిని వెంటబెట్టుకుని వెళ్ళగా వెలిచాల బైపాస్ రోడ్ వద్ద గల చెట్ల పొదలలో దాచి ఉంచిన, నేరానికి ఉపయోగించిన రెండు (02) పిస్టల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తప్పించుకుపోయిన మార్గమైన ధర్మపురి వైపు విచారణ జరపగా, మద్దునూరు గ్రామ పరిధిలోని బగ్గారం మండల అటవీ ప్రాంతం సమీపంలో నేరానికి సంబంధించిన ఒక వివో కంపెనీ (వెండి --గులాబీ రంగు) మొబైల్ ఫోన్‌ను గుర్తించి, పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారణలో కొంత సమాచారం సేకరించినప్పటికీ, నిందితులు పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించలేదు. దొంగిలించిన సొత్తు (బంగారు,వజ్రాల ఆభరణాలు) ఎక్కడ దాచారు అనే విషయాన్ని, ఎవరికి విక్రయించారు అనే విషయాన్ని,ఎవరెవరికి ఆర్థిక లావాదేవీలు జరిగాయనే కీలక సమాచారాన్ని నిందితులు ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నట్టు పేర్కొన్నారు.ఆభరణాల దాచివేత, రవాణా విషయాలపై నిందితులు పరస్పర విరుద్ధమైన, తప్పుదారి పట్టించే వాంగ్మూలాలు ఇచ్చారు. ముఖ్యంగా, గతంలో గుండాల అటవీ ప్రాంతంలో సొత్తు దాచినట్లు చెప్పిన ఏ-2 (రఘునాథ్ కర్మాకర్), ఇప్పుడు ఆ సమాచారం నుండి వెనక్కి తగ్గాడు. కేసును ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించడానికే నిందితులు ఇలా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో, నిందితులను మరికొన్ని రోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానంలో ప్రత్యేకంగా రిక్విజిషన్ దాఖలు చేయనున్నట్లు



కమిషనర్ వెల్లడించారు.ఇదే కేసులో పరారీలో ఉన్న మరో కీలక నిందితుడి (ఏ-10) అరెస్ట్ చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ బృందం ఒక భారీ విజయాన్ని సాధించినట్లు వివరించారు. ఈ నెల 4 వ తేదీన బీహార్ రాష్ట్రం, పాట్నా జిల్లాలోని సలింపూర్‌లో ఏ-10 నిందితుడైన అమర్‌సింగ్ అలియాస్ పహిల్వాన్ అలియాస్ అమరేంద్ర కుమార్ సింగ్ తండ్రి దివంగత రమేశ్వర్ సింగ్, వయస్సు 43 సం. నివాసం రూపాస్ మహాజీ, సలింపూర్ పీఎస్ ను పోలీసులు విజయవంతంగా అరెస్ట్ చేశారని, నిందితుడిని అక్కడ స్థానిక న్యాయస్థానం ముందు హాజరుపరిచి, కరీంనగర్‌కు తీసుకువచ్చి ఇక్కడి న్యాయస్థానంలో ప్రవేశపెట్టడానికి పోలీసులు ట్రాన్సిట్ వారెంట్ పొందారని, ప్రస్తుతం ప్రత్యేక పోలీస్ బృందం నిందితునితో కలిసి కరీంనగర్‌కు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు.ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.

# బిజినెస్

## పసిడి ప్రియులకు కొంత ఊరట.. వరుసగా మూడో రోజు తగ్గుదల

-వరుసగా మూడో రోజు కూడా తగ్గిన బంగారం ధరలు
-తులం బంగారం ధర రూ.1.53 లక్షల కంటే దిగువకు పతనం
-అంతర్జాతీయ పరిణామాలు, దేశీయంగా డిమాండ్ తగ్గడమే ప్రధాన కారణం
-ఇటీవలి గరిష్ట స్థాయిల నుంచి గణనీయంగా దిగివచ్చిన పసిడి
-బంగారం బాటలోనే వెండి ధరలు కూడా తగ్గుముఖం



దేశీయ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు తోడవడమే కాకుండా, దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి, రూ.1,52,730 వద్దకు చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. నిన్న భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా, వెండి ధరలోనూ రూ.10,000 మేర కోత పడింది.

## చిన్న కారుకు మళ్లీ ఆదరణ

-గ్రామీణ మార్కెట్, తొలిసారి కారు కొనుగోలుదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్

దేశీయ కార్ల మార్కెట్లో ఈ ఏడాది స్పష్టమైన మార్పు కన్పిస్తోంది. గడిచిన దశాబ్దకాలంలో తమ ప్రాభవాన్ని క్రమంగా కోల్పోతూ వచ్చిన చిన్న కార్లకు మార్కెట్లో మళ్లీ ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ మార్కెట్లో, తొలిసారి కారు కొనుగోలుదారుల నుంచి వీటికి డిమాండ్ క్రమంగా పుంజుకుంటోంది. మే నెలలో మారుతి సుజుకీ చిన్న కార్లయిన ఆల్టో విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 90 శాతం, ఎస్-ప్రెస్సో అమ్మకాలు 254 శాతం, సెలెరియో సేల్స్ 62 శాతం వృద్ధి చెందడమే ఇందుకు నిదర్శనం. అంతేకాదు, ప్రస్తుతం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న అన్ని మోడళ్ల కార్ల సంఖ్య 2 లక్షల యూనిట్ల స్థాయిలో ఉండగా.. అందులో చిన్న కార్ల వాటా 30,000 యూనిట్ల పైమాటే. చిన్న, హ్యాచ్‌బ్యాక్ విభాగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు ఈ మోడళ్ల పునరుద్ధరణలోనూ మారుతి సుజుకీ, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ (టీఎంపీవీ) ముందంజలో ఉన్నాయి. మిగతా కంపెనీలూ ఈ విభాగంపై మళ్లీ దృష్టి పెట్టాయి.

-చిన్న కార్ల గిరాకీకి దోహదపడుతున్న అంశాలు

ప్రీమియమైజేషన్‌తో పాటు కార్ల ధరలు ఏటేటా పెరుగుతూ రావడంతో ఎస్‌యూవీ మోడళ్లు మధ్యతరగతికి అందుబాటులో లేకుండా పోయాయి. ఇందుకు తోడు చిన్న కార్లతో పోలిస్తే ఎస్‌యూవీల ధరతో పాటు వాటి నిర్వహణ ఖర్చు కూడా ఎక్కువే. ఇంధన రేట్లు కూడా పెరిగిన నేపథ్యంలో మధ్యతరగతి కస్టమర్లు, ద్విచక్ర వాహనం నుంచి నాలుగు చక్రాల వాహనానికి అప్‌గ్రేడ్ కావాలనుకునేవారు చిన్న కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అందుబాటు ధర, అధిక మైలేజీ, తక్కువ నిర్వహణ ఖర్చు వంటి అంశాలు ఇందుకు కారణం.గత ఏడాది కేంద్ర ప్రభుత్వం చిన్న కార్లపై జీఎ?సటీని గణనీయంగా తగ్గించడం గిరాకీ, బుకింగ్స్ పెరుగుదలకు తోడ్పడ్డాయి.




-జీఎస్టీ తగ్గింపుతో జోష్

గత ఏడాది సెప్టెంబరులో తగ్గింపుతో కార్ల విక్రయాలు మళ్లీ ఊపందుకున్నాయి. ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక ప్రతికూలతల నేపథ్యంలోనూ కార్ల కంపెనీలు బంపర్ విక్రయాలను నమోదు చేయగలుగుతున్నాయి. అయితే, భవిష్యత్‌లోనూ ఈ విక్రయాల జోరును కొనసాగించాలంటే, గడిచిన కొన్నేళ్లలో విస్మరించిన మధ్య తరగతి కస్టమర్లను తిరిగి ఆకర్షించడం తప్పనిసరని కార్ల కంపెనీలు గుర్తించాయి. అందుకే స్మాల్, హ్యాచ్‌బ్యాక్ మోడళ్లపై మళ్లీ ఫోకస్ పెంచాయి.

-కొనసాగనున్న ఎస్‌యూవీల హవా

అధిక మార్జిన్ల ఆశతో పాటు యువ కస్టమర్లను ఆకర్షించేందుకు కార్ల కంపెనీలు గడిచిన కొన్నేళ్లుగా స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్స్ , మల్టీ పర్పస్ వెహికిల్ (ఎంపీవీ) మోడళ్లను అధికంగా ప్రోత్సహిస్తూ వచ్చాయి. వాటి ఆధునిక హంగులు, అత్యాధునిక ఫీచర్ల ముందు చిన్న కారు వెలవెల బోయింది. కస్టమర్ల అభిరుచులు, ప్రాధాన్యాలు మారడంతో ఎస్‌యూవీల విక్రయాలు వేగంగా పెరుగుతూ రాగా.. స్మాల్, హ్యాచ్‌బ్యాక్ కార్ల అమ్మకాలు కుంటుపడ్డాయి. 2018-19 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి కార్ల మార్కెట్లో హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్ విక్రయాల వాటా 46 శాతంగా ఉండగా.. గత ఆర్థిక సంవత్సరం నాటికి 23 శాతానికి పడిపోయింది. గడిచిన దశాబ్దకాలంలో ఎస్‌యూవీల విక్రయాల వాటా వేగంగా పెరుగుతూ వచ్చి ప్రస్తుతం 55 శాతానికి చేరుకుంది. ఎస్‌యూవీలు, ఎంపీవీల మొత్తం వాటా 68 శాతంగా నమోదైంది. ముమ్ముందూ వీటి హవా కొనసాగనుందని.. చిన్న, హ్యాచ్‌బ్యాక్ కార్లకు మళ్లీ గిరాకీ పెరుగుతున్నప్పటికీ, ఈ విభాగానికి పూర్వ వైభవం కష్టమేనని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

## కిలో బెండకాయలు దాదాపు రూ.7,200

మన బెండకాయకు అమెరికాలో ఎంత రేటో తెలుసా?సాధారణంగా కూరగాయలు కొనడానికి మార్కెట్‌కు వెళ్లినప్పుడు మనం వాటి ధరల గురించి చర్చిస్తాం. కానీ, అమెరికాలో ఓ భారతీయుడు బెండకాయ ధర చూసి అవాక్కై, దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అది ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఇండియాలో అత్యంత చౌకగా, సాధారణ కూరగాయగా దొరికే బెండకాయకు అమెరికాలో ఉన్న ధర చూస్తే ఎవరైనా నివ్వెర పోవాల్సిందే. వివరాల్లోకి వెళితే.. అమెరికాలోని ఓ సూపర్ మార్కెట్‌కు వెళ్లిన భారతీయుడు అక్కడ ప్యాక్ చేసి అమ్మకానికి పెట్టిన బెండకాయలను చూశాడు. అయితే, పచ్చి బెండకాయల ధర పౌండ్‌కు దాదాపు 40 డాలర్లుగా ఉంది. దీన్ని భారత కరెన్సీలోకి మార్చి, కిలోకు లెక్కిస్తే సుమారు రూ.7,200 అవుతుందని అతను ఆశ్చర్యపోయాడు.



## టీజీ 20 లీగ్: మెదక్‌కు తిలక్ వర్మ.. ఎంత ధర పలికాడంటే?

ఇంటర్నెట్ డెస్క్:

తెలంగాణలోని యువ క్రికెటర్లలో ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) తెలంగాణ ప్రీమియర్ లీగ్(టీజీ టీ20)ను ఆరంభించిన సంగతి తెలిసిందే. నేడు లీగ్‌లో భాగమైన ఎనిమిది ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేయడం కోసం వేలాన్ని చేపట్టాయి. ఈ వేలంలో టీమిండియా స్టార్ క్రికెటర్, హైదరాబాద్ కుర్రాడు తిలక్ వర్మకు జాక్‌పాట్ తగిలింది. రూ.5లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన అతడిని.. మెదక్ ఫాల్కన్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొనుగోలు చేసింది.తిలక్ వర్మ కోసం మెదక్ ఫాల్కన్స్, పాలమూరు స్ట్రైకర్స్, నల్గొండ నైట్స్ పోటీ పడ్డాయి. చివరకు తిలక్ వర్మను రూ.33 లక్షలకు మెదక్ జట్టు సొంతం చేసుకుంది. దాంతోపాటు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ కొడుకు చామ మిలింద్ ఆనంద్ కూడా భారీ ధర పలికాడు. రూ.5లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన అతడిని.. అన్విత ఖమ్మం ఏసెస్ ఫ్రాంచైజీ రూ.17 లక్షల భారీ ధరకు కొనుగోలు చేసింది. మరోవైపు టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను రూ.14 లక్షలకు వరంగల్ వారియర్స్ దక్కించుకుంది. రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ అమన్ రావు పేరాలను రూ.12 లక్షలకు వరంగల్ వారియర్స్ సొంతం చేసుకుంది. ఈ టీజీ టీ20 లీగ్ జూన్ 21 నుంచి ప్రారంభం కానుంది. 21 రోజుల పాటు సాగే లీగ్‌లో 32 మ్యాచ్‌లుంటాయి. అయితే ఈ టోర్నీ మొత్తం మ్యాచ్‌లకు తిలక్ వర్మ, సిరాజ్ అందుబాటులో ఉండే అవకాశం దాదాపుగా లేదు. ఎందుకంటే అదే సమయంలో భారత జట్టు ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు వెళ్లనుంది. కాగా టీజీ టీ20 లీగ్ మ్యాచ్‌లన్నీ ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. తొలి సీజన్ వేలం కోసం 1,300 మందికి పైగా ప్లేయర్లు రిజిస్టర్ చేసుకోగా.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం 160 మంది ప్లేయర్లను మాత్రమే షార్ట్‌లిస్ట్ చేసింది.



## టీ20 కెప్టెన్సీపై స్పందించిన శ్రేయస్ అయ్యర్

ఇంటర్నెట్ డెస్క్:

భారత టీ20 జట్టుకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా నిర్ణయిస్తూ బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. రానున్న ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా గేమ్స్ 2026కు టీమిండియాకు అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. అయితే కెప్టెన్‌గా నియమితుడైన తర్వాత శ్రేయస్ అయ్యర్ తొలిసారిగా స్పందించాడు. ముంబై టీ20 లీగ్‌లో సోబో ముంబై ఫాల్కన్స్ తరఫున మ్యాచ్ అనంతరం అయ్యర్ మాట్లాడాడు. ఈ మేరకు బీసీసీఐకు కృతజ్ఞతలు తెలిపాడు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన బీసీసీఐకు కృతజ్ఞతలు. దేశానికి నాయకత్వం వహించే అవకాశం రావడం గర్వకారణం. ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించే అవకాశం రావడం మరింత ఆనందంగా ఉంది. కేవలం పరుగులు చేయడమే కాకుండా కెప్టెన్సీ అందుకుని జట్టును విజయతీరాలకు చేర్చడం 'ఐసింగ్ ఆన్ ది కేక్'లా అనిపిస్తోంది. ఇన్నేళ్లుగా అభిమానులు నాపై చూపిస్తున్న ప్రేమ, మద్దతు అమోఘం. వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను' అని అయ్యర్ తెలిపాడు. కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్పందించాడు. 'సూర్య కుమార్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం సులభమైన నిర్ణయం కాదు. వచ్చే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త నాయకత్వాన్ని సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అన్ని ఫార్మాట్లలో స్థిరమైన ప్రదర్శనతో పాటు నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశాం' అని వెల్లడించాడు.




# స్పోర్ట్స్

## విరాట్ భయ్యా నాకు పెద్దన్నయ్యలా సలహాలు ఇచ్చాడు: వైభవ్ సూర్యవంశీ




ఇంటర్నెట్ డెస్క్:

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీతో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కాసేపు ముచ్చటించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే అప్పుడు కోహ్లీ తనతో మాట్లాడిన విషయాల గురించి వైభవ్ తాజాగా గుర్తు చేసుకున్నాడు. విరాట్ తనతో మాట్లాడిన క్షణాలు ఇప్పటికీ కలలాగా అనిస్తాయని వెల్లడించాడు'నిజం చెప్పాలంటే నేను చిన్నప్పటి నుంచి ఆర్సీబీకి అభిమానిని. అంతకంటే ఎక్కువగా విరాట్ కోహ్లీకి వీరాభిమానిని. అలాంటి కోహ్లీ భయ్యా నా భుజంపై చేయి వేసి మాట్లాడినప్పుడు అది కలలా అనిపించింది. ఆయన మాట్లాడిన తీరు చూస్తే.. ప్రపంచ క్రికెట్ దిగ్గజం ఒకరు నాతో మాట్లాడుతున్నట్లు అస్సలు అనిపించలేదు. నాకు ఒక పెద్దన్నయ్యలా సలహాలు ఇచ్చాడు. నాకు క్రికెట్‌కు సంబంధించి పలు విలువైన సూచనలు చేశాడు. నేను ఇంకా ఏ అంశాల్లో మెరుగుపడాలి.. భవిష్యత్తులో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి.. లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి. వంటి విషయాలను చెప్పాడు. ఆయన మాటలు నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి' అని వైభవ్ వెల్లడించాడు. వైభవ్ క్యాప్‌పై కోహ్లీ ఆటోగ్రాఫ్ చేసిన సంగతి తెలిసిందే. దానిపై కూడా వైభవ్ స్పందించాడు. 'ఆ క్యాప్‌ను నేను చాలాసార్లు ధరించాను. ఆరెంజ్ క్యాప్ నా దగ్గర లేని సమయాల్లో ఎక్కువగా కోహ్లీ భయ్యా ఆటోగ్రాఫ్ చేసిన టోపీనే పెట్టుకునేవాడిని' అని వైభవ్ చెప్పుకొచ్చాడు.

తెలంగాణ పత్రిక

# అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?: డింపుల్ హయతి ఆవేదన

-హీరోయిన్ల పాత్రల విషయంలో నటీమణులను నిందించడంపై డింపుల్ హయతి స్పందన

-తప్పు నటీమణులది కాదు, దర్శకనిర్మాతలు, వ్యవస్థదేనని వ్యాఖ్య

-వచ్చిన అవకాశాలతోనే పైకి రావాలని ప్రయత్నిస్తామని వెల్లడి

-హీరో ప్రాధాన్యమున్న కథల్లో నటీమణులకు స్వేచ్ఛ ఉండదని ఆవేదన

-మనకు మంచి సినిమాలు, మెరుగైన అనుభవాలు అవసరమని పిలుపు

టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శక నిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్ కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి."ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు. మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది. దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు. అయితే, మనందరం కలిసి ఏకగ్రీవంగా ఒక విషయాన్ని చెప్పగలం. మనం ఇంకా మంచి అనుభవాలకు, మెరుగైన చిత్ర నిర్మాణానికి అర్హులం. దాని కోసం అందరం కలిసి నిలబడాలి" అంటూ ట్వీట్ చేశారు.



## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్? జూన్ 11న కీలక ప్రకటన!



ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయ అరంగేట్రంపై తమిళనాట జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరపున ఆయన తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన లారెన్స్, తన భవిష్యత్తుకు సంబంధించి ఒక అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న ప్రకటించనున్నట్లు తెలిపి ఉత్కంఠను మరింత పెంచారు. తమిళనాడులోని 'తిరుచ్చి ఈస్ట్' అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నిక జరగనుంది. సీఎం విజయ్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ఈ ఉపఎన్నికలో విజయ్ పార్టీ టీవీకే అభ్యర్థిగా రాఘవ లారెన్స్ బరిలోకి దిగుతారని వార్తలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాతో పాటు ప్రధాన మీడియా ఛానెళ్లలోనూ ఇదే అంశంపై చర్చ జరగడంతో, లారెన్స్ రాజకీయ ప్రవేశం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి.

## చరణ్ నటన మాస్టర్‌క్లాస్.. నన్ను ఇన్‌స్పైర్ చేశావ్ అన్నా: 'పెద్ది'పై వరుణ్ తేజ్ ఎమోషనల్ రివ్యూ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమాపై సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఈ చిత్రంపై మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. చిత్ర బృందాన్ని అభినందిస్తూ, ముఖ్యంగా తన సోదరుడు రామ్ చరణ్ నటనపై ఆయన చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. కొన్ని సినిమాలు మాత్రమే మనసును బలంగా తాకుతాయని, 'పెద్ది' తనను మానసికంగా ఎంతో కదిలించిందని వరుణ్ తేజ్ తన పోస్టులో పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్నిసార్లు కిందపడినా తిరిగి నిలబడాలనే స్ఫూర్తిదాయకమైన సందేశం ఈ సినిమాలో తనకు బాగా నచ్చిందని వివరించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా ఒక బలమైన కథను ఎంతో నమ్మకంతో, అద్భుతమైన ప్రతిభతో తెరకెక్కించారని ప్రశంసించారు. అంతేకాకుండా, సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు ప్రాణం పోశారని కొనియాడారు. ముఖ్యంగా సీనియర్ నటుడు జగపతిబాబు, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ (శివన్న) నటన అద్భుతంగా ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక, తన అన్న రామ్ చరణ్ నటన గురించి వరుణ్ తేజ్ భావోద్వేగభరితంగా స్పందించారు. "చరణ్ అన్నా, నీ నటన చూశాక నాకు మాటలు రావడం లేదు. 'పెద్ది' పాత్రలోకి నువ్వు పరకాయ ప్రవేశం చేసిన తీరు అమోఘం. ఆ పాత్రను సజీవంగా మలిచి, ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయడం నిజంగా ఒక మాస్టర్‌క్లాస్" అని వరుణ్ కొనియాడారు. ఒక నటుడిగా తనను చరణ్ మరోసారి ఎంతగానో ఇన్‌స్పైర్ చేశాడని, అందుకు ధన్యవాదాలని చెబుతూ ఎమోషనల్ అయ్యారు.

# వచ్చేస్తోంది బిగ్ బాస్ 10.. నాగార్జున 'దశావతారం' ప్రోమో వచ్చేసింది!

-బిగ్ బాస్ తెలుగు పదో సీజన్‌కు రంగం సిద్ధం

-నాగార్జున హోస్ట్‌గా 'దశావతారం' కాన్సెప్ట్‌తో కొత్త ప్రోమో

-గత సీజన్ల అనుభవాలతో ప్రేక్షకుల్లో పెరుగుతున్న అనుమానాలు

-ప్రోమోతో హైప్.. కంటెంట్ ఎలా ఉంటుందోనని నెటిజన్ల ప్రశ్నలు

-ప్రస్తుతం కంటెస్టెంట్ల వేటలో నిమగ్నమైన బిగ్ బాస్ టీమ్

బుల్లితెరపై అత్యంత ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్ బాస్ తెలుగు' పదో సీజన్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు ఒక మైలురాయి లాంటి పదో సీజన్‌లోకి అడుగుపెడుతోంది. కింగ్ నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ ల్యాండ్‌మార్క్ సీజన్‌కు 'దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ స్టార్ మా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ అధికారిక ప్రోమోను విడుదల చేశాయి.

**-ఏమిటీ 'దశావతారం' కాన్సెప్ట్?**

తాజాగా విడుదలైన ప్రోమోలో హోస్ట్ అక్కినేని నాగార్జున సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపించారు. పదో సీజన్ కావడంతో, ఈ పదేళ్ల ప్రయాణాన్ని గుర్తుచేస్తూ పది రకాల సరికొత్త అవతారాలతో వినోదం, డ్రామా, ట్విస్టులు అంతకుమించి ఉంటాయని నాగార్జున హింట్ ఇచ్చారు. ఈ ప్రోమో ద్వారా షోపై అంచనాలను భారీగా పెంచే ప్రయత్నం చేశారు. ఈ ప్రత్యేకమైన సీజన్ కోసం బిగ్ బాస్ హౌస్‌ను కూడా గతంలో కంటే వినూత్నంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

**-ప్రేక్షకుల్లో ఎందుకీ సందేహాలు?**

ప్రోమో ద్వారా అంచనాలు పెంచడం బాగానే ఉన్నా, గత అనుభవాల దృష్ట్యా కొందరు నెటిజన్లు, ప్రేక్షకులు పెదవి విరుస్తున్నారు. గత సీజన్‌లో 'ఉల్టా-పుల్టా' అంటూ భారీ హైప్ ఇచ్చినా, చివరికి షో రొటీన్ టాస్కులు, గ్రూపిజం, అవే గొడవలతోనే సాగిందనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కూడా 'దశావతారం' అంటూ క్లాస్ ప్రోమో వదిలారు కానీ, షో ప్రారంభమయ్యాక కంటెంట్ నిజంగా కొత్తగా ఉంటుందా లేక ఎప్పటిలాగే నీరసంగా సాగుతుందా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. హైప్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అవుతున్న మేకర్స్, కంటెంట్ విషయంలో తేలిపోతున్నారనేది ప్రధాన విమర్శ.




**-కంటెస్టెంట్ల వేట షురూ**

ప్రస్తుతం బిగ్ బాస్ నిర్వాహకులు పదో సీజన్ కోసం కంటెస్టెంట్ల వేటలో నిమగ్నమయ్యారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బుల్లితెర నటీనటులు, కొంతమంది వివాదాస్పద సెలబ్రిటీలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఈ సీజన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తంమీద, 'దశావతారం' కాన్సెప్ట్‌తో బిగ్ బాస్ 10పై భారీ అంచనాలే ఉన్నాయి. అయితే, కేవలం ప్రోమోలకే పరిమితం కాకుండా, కంటెంట్‌లో కూడా కొత్తదనం చూపిస్తేనే ఈ ల్యాండ్‌మార్క్ సీజన్ విజయవంతం అవుతుందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.

# రాజమౌళి 'వారణాసి'లో 30 నిమిషాల రామాయణ ఘట్టం.. విజయేంద్ర ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు

-రాజమౌళి-మహేష్ బాబు సినిమాపై విజయేంద్ర ప్రసాద్ కీలక వ్యాఖ్యలు

-వారణాసి'లో 30 నిమిషాల పాటు రామాయణ ఘట్టం ఉంటుందని వెల్లడి

-ఆ సన్నివేశం రాముడు-కుంభకర్ణుడి మధ్య యుద్ధంగా ఉంటుందని స్పష్టత

-చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' గురించి ప్రముఖ కథా రచయిత వి.విజయేంద్ర ప్రసాద్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ చిత్రంలో రామాయణ స్ఫూర్తితో సాగే సుమారు 30 నిమిషాల నిడివి గల ఒక కీలక ఘట్టం ఉంటుందని ఆయన తెలిపారు. ఇటీవల 'ఫిల్మీ ఫోకస్' నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఈ సినిమాలోని ఓ భారీ సన్నివేశానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సన్నివేశం పౌరాణికమా, రాజకీయమా లేక ఆధ్యాత్మికమా? అని అడిగిన ప్రశ్నకు



బదులిస్తూ.. "అది రాముడికి, కుంభకర్ణుడికి మధ్య జరిగే యుద్ధం" అని స్పష్టం చేశారు. హనుమంతుడి తోక, ట్రైలర్‌లో కనిపించిన రథం వంటి అంశాలతో కూడిన ఈ సన్నివేశం ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కథలోని 'టైమ్ జోన్స్' వంటి మరిన్ని అంశాలపై ఇప్పుడే స్పందించడం సముచితం కాదని ఆయన పేర్కొన్నారు.రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా జోనస్, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పురాతన వారణాసి నగరం నేపథ్యం, గ్రహశకలం ముప్పు వంటి అంశాలతో పాటు వివిధ కాలాలు, ఖండాల మధ్య సాగే విభిన్నమైన కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది.హాలీవుడ్ అడ్వెంచర్ మూవీ 'ఇండియానా జోన్స్' శైలిలో, భారతీయ పౌరాణిక అంశాలను జోడించి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143